ప్రజాశక్తి

గురువారం 26 సెప్టెంబర్ 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

వరద బాధితులకు రూ.602 కోట్లు

- నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ
- సమాచార పత్రాలు అందించిన సిఎం
- రికార్డు స్థాయిలో విరాళాలు



విజయవాడలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల

'మంచి ప్రభుత్వం' ఎలా అవుతుంది?

- బాబు జవాబు చెప్పాలి
- వైఎస్.షర్మిల

వైసిపి కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులుగా

పేర్ని నాని, దేవినేని అవినాష్

రాష్ట్ర అధికార ప్రతినిధిగా కైలే

ప్రజాశక్తి - విజయవాడ : వైసిపి కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలకు ఆ పార్టీ అధిష్టానం అధ్యక్షులను నియమించింది. కృష్ణాజిల్లా అధ్యక్షునిగా మాజీ మంత్రి పేర్ని నాని, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షునిగా ఆ పార్టీ నాయకులు దేవినేని అవినాష్‌ను నియమించింది. అలాగే రాష్ట్ర అధికార ప్రతినిధిగా పామర్రు మాజీ ఎంఎల్‌ఎ కైలే అనిల్ కుమార్‌ను నియమించింది.







ఎంబివికె, సేఫ్ ఆధ్వర్యాన

నేటి నుండి దసరా సాంస్కృతికోత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె), స్టెప్ ఎహెడ్ ఫర్ ఈక్వాల్టీ (సేఫ్), తరుణీతరంగాలు, స్వహాప్తి ఆర్గనైజేషన్, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జన శిక్షణా సంస్థాన్, భారత మహిళా మండలి, ఇన్నర్ వీల్-దివాస్ ఆధ్వర్యంలో ఈనెల 26, 27, 28 తేదీల్లో విజయవాడలో దసరా సాంస్కృతికోత్సవాలు జరుగుతాయని నిర్వహణ కమిటీ బాధ్యులు కె.స్వరూపరాణి (ఎంబివికె), జి.జోత్స్న (సేఫ్) ఒక ప్రకటనలో తెలిపారు. "చెడును దునుమాడుదాం -మంచిని పెంచుదాం" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 10 గంటలకు నగరంలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో ప్రారంభోత్సవ సభ జరుగుతుందని తెలిపారు. ఈ సభలో ముఖ్య అతిథులుగా పర్యాటక-సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పి.ఉమామహేశ్వరిదేవి పాల్గొంటారని తెలిపారు. ఉదయం 11 గంటలకు కావూరి సత్యవతి 'మాలచ్చిమి' ఏకపాత్రాభినయంతో కళారూపాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. శాస్త్రీయ, జానపద, పాశ్చాత్య నృత్యాలు, (మిగతా 2లో)

వరద బాధితుడిపై ఎంఎల్‌ఎ బొండా అనుచరుల

దాడిపై ఆగ్రహం

- ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా ఘటన

ప్రజాశక్తి - విజయవాడ : వరద సాయం అడగటమే నేరంగా భావించి వరద బాధితుడిని సెంట్రల్ ఎంఎల్‌ఎ బొండా ఉమా అనుచరులు స్తంభానికి కట్టేసి చితకబాదిన ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. అటు రాజకీయ వర్గాలు, ఇటు వరద బాధితులు ఎంఎల్‌ఎ అనుచరుల దౌర్జన్యంపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. 15 మంది బొండా ఉమా అనుచరులు కలిసి బాధితుడిపై అరగంటకు పైగా పిడిగుద్దులు గుద్దుతూ దాడి చేయడంపై పలు విమర్శలు వస్తున్నాయి. అజిత్ సింగ్‌నగర్‌లోని అధికార పార్టీ ఎంఎల్‌ఎ కార్యాలయం వద్ద చోటు చేసుకున్న ఈ ఘటనపై ప్రజల్లో చర్చ సాగుతోంది. 'మాకు ఎటువంటి వరద సాయం అందడం లేదు, సర్వం కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఎంఎల్‌ఎ పట్టించుకోవడం లేదు, ఆయనకు ఓట్లు వేసి గెలిపించడం మేము చేసిన పొరపాటు' అని వరద బాధితుడు అన్న మాటలకు కోపోద్రిక్తులైన ఎంఎల్‌ఎ అనుచరులు అతడిని చుట్టుముట్టి స్తంభానికి కట్టేసి కొట్టినట్లుగా చెబుతున్నారు. ఇంత జరిగినా ఘటనకు సంబంధించిన సమాచారం తమకు తెలియదని అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు చెప్పడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ఎంఎల్‌ఎ అనుచరులు దాడి చేసి గాయపరిచిన బాధితుడి (మిగతా 2లో)

దాడి దుర్మార్గం : సిపిఎం

వరద సహాయం అడగటానికి వచ్చిన బాధితుడిపై ఎంఎల్‌ఎ బొండా ఉమామహేశ్వరరావు అనుచరులు దాడి చేయడం దుర్మార్గమని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శివర్గ సభ్యులు కె.దుర్గారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టిడిపి ఆఫీసు వద్దే బాధితుడిని కట్టేసి కొట్టడంపై తక్షణమే పోలీసులు విచారించి బాధ్యులపై కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడం ప్రజాప్రతినిధి బాధ్యతని పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు రాజకీయ వత్తిడులకు (మిగతా 2లో)

అందరినీ మార్చేయాలి !

- బదిలీల ప్రక్రియలో నచ్చిన వారికి పోస్టింగ్ ?
- ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు
- ఇప్పటికే పలువురికి సిఫార్సు లేఖలు

ప్రజాశక్తి - గన్నవరం : రాష్ట్ర ప్రభుత్వం బదిలీల ప్రక్రియకు అనుమతి ఇవ్వడంతో పంచాయితీల్లో కార్యదర్శులు పోస్టుల్లో నచ్చిన వారికి పోసింగ్ ఇచ్చేందుకు పైరవీలు ప్రారంభమయ్యాయి. గన్నవరం నియోజకవర్గంలో 84 పంచాయతీలుండగా, ఆ పంచాయతీల కార్యదర్శులంతా ఇక్కడి నుండి వెళ్లిపోవాలని ప్రజాప్రతినిధి హుకుం జారీ చేసినట్టు తెలిసింది. కొత్తవారితోనే పనిచేయించుకోవాలనే ఉద్దేశంతో ఉన్నారని తెలిసింది. ఇప్పటివరకు పనిచేసిన వారంతా వైసిపికి అనుకూలంగా ఉన్నవారినే ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. అందుకే అందరినీ బదిలీల్లో ఇక్కడి నుండి పంపేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. మరోవైపు ఇక్కడ పోస్టుల కోసం జిల్లాలోని ఇతర ప్రాంతాల నుంచి కొంతమంది పావులు కదుపుతున్నట్లు తెలిసింది. ముందుగా తమకు అనుకూలమైన గ్రామాలను ఎంచుకునే పనిలో కొందరు అధికారులు ఉన్నట్లు తెలిసింది. ఇలా ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీబిజీగా ఉన్నట్లు తెలిసింది.

ఎవరి పట్టు వారిది..!

అయితే ప్రస్తుతం ఉన్న స్థానాల్లోనే కొనసాగాలని కొందరు కార్యదర్శులు చూస్తున్నట్లు తెలిసింది. తమ స్థానాలను పదిల పరచుకునే పనిలో ఉన్నట్లు సమాచారం.

పోస్టులు ఇవే..

గన్నవరం నియోజకవర్గంలో 84 గ్రామపంచాయతీలు ఉండగా అందులో మేజర్ గ్రామపంచాయతీలు 20 ఉన్నాయి. వీటిలో ముఖ్యంగా రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి, గన్నవరం, బుద్ధవరం, కేసరపల్లి, ఆత్కూరు, అవుటపల్లి, తేలప్రోలు, సిరివాడ, ఆరుగొలను, కానుమోలు, బాపులపాడు, మానికొండ వంటి పంచాయతీలకు కార్యదర్శులుగా రావడానికి పలువురు పోటీ పడుతున్నారని తెలిసింది. ఉమ్మడి కృష్ణాజిల్లాతోపాటు ఏలూరు జిల్లా నుండి కూడా ఇక్కడికి రావడానికి ప్రయత్నిస్తున్నారు. విజయవాడ రూరల్ మండలంలోని ఐదు మేజర్ పంచాయతీలతోపాటు కేసరపల్లి, సూరంపల్లి, గన్నవరం పంచాయతీలకు ఎక్కువ పోటీ ఉన్నట్లు తెలిసింది. కొందరు రాజకీయ నాయకులను, ఉన్నతస్థాయి అధికారులకు ప్రసన్నం చేసుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. సొమ్ములు కూడా చేతులు మారుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీలకు ఎవరు వస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.

రెవెన్యూలో తీవ్రమైన పోటీ

విఆర్‌ఒ నుంచి రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే అధికారుల వరకు గన్నవరం ప్రాంతానికి వచ్చేందుకు ఎంతోమంది ఆసక్తి చూపుతున్నారు. సొమ్ముతోపాటు సిఫార్సు లేఖలు కూడా తీసుకుని ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారని తెలిసింది. ఇదిలా ఉండగా సామాజిక వర్గాలను బేరీజు వేసుకుని బదిలీల్లో స్థానాలు కేటాయించే యోచనలో అధికారులు ఉన్నట్టు తెలుస్తోంది. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి పోస్టుల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్న కొందరిని రెండు జిల్లాల్లో సర్దుబాటు చేస్తారని విశ్వసనీయంగా తెలిసింది.

ఆటోల బీమాపై మనవతా దృక్పథంతో వ్యవహరించండి

బీమా కంపెనీలకు రాష్ట్ర న్యాయ సేవాధికారుల సూచన

ప్రజాశక్తి - విజయవాడ : అమరావతిలోని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థలోని న్యాయ సేవ అధికారులను బుధవారం ఆటో కార్మిక సంఘాల నేతలు కలిసి తమ సమస్యలను విన్నవించారు. రాష్ట్ర న్యాయ సేవాధికారులు అమర రామేశ్వరరావు, భబిత, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వరరావు ఆటోల బీమాకు సంబంధించిన సమస్యలపై ఆటో సంఘాల నాయకులతోపాటు బీమా కంపెనీల వారితో చర్చించారు. ఆటో కార్మికుల సమస్యలను మానవతా దక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని బీమా సంస్థలకు న్యాయ సేవాధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సిటీ ఆటోవర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.హనుమంతురావు, పశ్చిమ సిటీ కార్యదర్శి బి.రూబేను, నాయకులు ఎస్.కె దుర్గావలి, డి.కోటయ్య, ఎమ్‌డి.ఉస్మాన్ తదితరులు పాల్గొని ఆటో కార్మికుల సమస్యలను న్యాయశాఖ అధికారులు దష్టికి తీసుకెళ్లారు.



రాష్ట్ర న్యాయ సేవ అధికారులతో ఆటో కార్మికుల సమస్యలు వివరిస్తున్న నాయకులు రూబెన్ కుమార్

జర్నలిస్టులకు ఎంఎల్‌ఎ కొలికపూడి క్షమాపణ చెప్పాలి

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జర్నలిస్టులపై తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, కష్ణా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.వెంకటప్పయ్య, వై.శ్రీనివాసరావు, విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్ ఖండించారు. తిరువూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాత్రికేయులను ఎంఎల్‌ఎ దుర్భాషలాడుతూ రెచ్చిపోవడం సరికాదని పేర్కొన్నారు. ఎ.కొండూరు మండలంలో అక్రమంగా గ్రావెల్, ఇసుక తరలింపుపై కథనాలు రాసిన ఆంధ్రజ్యోతి విలేకరిని తాను ఒక ప్రజాప్రతినిధినన్న విషయాన్ని కూడా మరచిపోయి సభ్యత, సంస్కారం లేకుండా దుర్భాషలాడారని పేర్కొన్నారు. ఒకవేళ పాత్రికేయుడు రాసిన కథనంలో వాస్తవం లేకపోతే వివరణ ఇవ్వొచ్చని లేదా వాస్తవం కాదని చెప్పొచ్చని పేర్కొన్నారు. అంతేగాని జర్నలిస్టులను దుర్భాషలాడి బెదిరించడం తగదని పేర్కొన్నారు. వెంటనే ఎంఎల్‌ఎ కొలికపూడి జర్నలిస్టులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంఎల్‌ఎ వ్యాఖ్యలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. తిరువూరులో పాత్రికేయులు చేపట్టిన ఆందోళనకు మద్దతు తెలిపారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా నాయకులు లాల్ అహ్మద్ గౌస్, ఆకుల వెంకట నారాయణ తదితరులు ఎంఎల్‌ఎ వైఖరిని ఖండించారు.

మొదటిపేజీ తరువాయి

ఎంబివికె, సేఫ్ ఆధ్వర్యాన నేటి నుండి దసరా సాంస్కృతికోత్సవాలు

అభ్యుదయ, దేశభక్తి, జానపద పాటల పోటీలు ఉంటాయని తెలిపారు. 27వ తేదీ ఉదయం 10 గంటలకు మథర్ థెరిస్సా నర్సింగ్ కళాశాల విద్యార్థినులతో ఓనం కళారూపం, కావూరి సత్యవతి బందం 'వనితా వైభవం' సాహిత్య రూపకం, అనూష్యానాయుడు నాట్య తరంగణి కూచిపూడి వారి నృత్య ప్రదర్శనలు, లఘునాటికలు, స్పాట్ స్కిట్స్, వ్యక్తిత్వ పోటీ-వ్యక్తిగత పరిచయం, ముకాభినయనం, వాద ప్రతివాదన, వకత్వం పోటీలుంటాయని తెలిపారు. 28వ తేదీ ఉదయం 10 గంటలకు సిద్దార్థ అకాడమీలో కోలాటం, ఫ్లాష్మాబ్, వీధి నాటకం పోటీలు ఉంటాయని తెలిపారు. సాయంత్రం 3 గంటలకు బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగే ముగింపు సభలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి గుమ్మడి సంధ్యారాణి, ఎంఎల్‌ఎ గద్దె రామమోహనరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

వరద బాధితుడిపై ఎంఎల్‌ఎ బొండా అనుచరుల దాడిపై ఆగ్రహం

పేరుగానీ, చిరునామాగానీ ఎటువంటి సమాచారం తెలియ కుండా అటు పోలీసులు, ఇటు ఎంఎల్‌ఎ అనుచరులు జాగ్రత్తలు తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. కేసు వరకూ వెళ్లనీయకుండా బాధితుడిని భయపెట్టారనే చర్చ జోరుగా సాగుతోంది. బుడమేరు మధ్యకట్ట రామకృష్ణాపురంనకు చెందిన ఓ ఆటో డ్రైవర్‌ను కొట్టారనే ప్రచారం బయటకు వినిపిస్తున్నా, అతని పూర్తి స్థాయి సమాచారం మాత్రం బయటకు తెలియనీయకుండా తొక్కిపెట్టారనే చర్చ జరుగుతోంది. ఇదే విషయమై అజిత్‌సింగ్‌నగర్ సిఐ వెంకటేశ్వర్లును ప్రజాశక్తి వివరణ కోరగా...ఆ ఘటనకు సంబంధించిన వివరాలు తమ స్టేషన్లో లేవని సమాధానమిచ్చారు. తమకు ఎటువంటి ఫిర్యాదూ అందలేదని, ఎవరూ తమ వద్దకు రాలేని చెప్పుకొచ్చారు. బాధితుడు వస్తే కేసు నమోదు చేయడంతోపాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేవారని సిఐ పేర్కొన్నారు. వరద బాధితులందరినీ ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఓ వైపు సిఎం చంద్రబాబు చెబుతుంటే, మరోవైపు ఆ పార్టీకి చెందిన ఎంఎల్‌ఎ అనుచరులు దాడులకు పాల్పడడాన్ని విపక్ష రాజకీయపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

దాడి దుర్మార్గం : సిపిఎం

లొంగకుండా నిష్పక్షపాతంగా విచారించాలని కోరారు. బాధితుడికి రక్షణ కల్పించాలని, అతనికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వరదలతో సర్వం కోల్పోయి, దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధితులు తమ గోడు చెప్పుకునేందుకు ఐదు రోజులుగా సింగ్‌నగర్లోని ఎంఎల్‌ఎ కార్యాలయానికి వస్తున్నారని, అలా వచ్చిన ఓ వ్యక్తిపై ఎంఎల్‌ఎ బొండా అనుచరులు 15 మంది విచక్షణా రహితంగా స్తంభానికి కట్టేసి కొట్టడం గర్హనీయమని పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.

ఏచూరికి నేతల ఘన నివాళి

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఈనెల 12వ తేదీ తుదిశ్వాస విడిచిన సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి పలువురు నేతలు నివాళులర్పించారు. సిపిఎం కృష్ణాజిల్లా శాఖకార్యదర్శులు, మండల కమిటీ సభ్యులకు రాజకీయ శిక్షణా తరగతులు బుధవారం మచిలీపట్నం యుటిఎఫ్ కార్యాలయంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తొలుత ఏచూరి చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


ఏచూరికి నివాళులర్పిస్తున్న నేతలు

టెన్త్, ఇంటర్ మార్కుల ఒరిజినల్ మెమోలు పోయినవి

మైలవరం మండలం చిలుకూరి వారి గూడెం గ్రామానికి చెందిన వజ్రాల శ్యామ్ సుధాకర్ రెడ్డి s/o. రామిరెడ్డి. నేను ఈ నెల20 వ తేదీన చిలుకూరి వారి గూడెం నుండి ఆటోలో మైలవరం వస్తుండగా 10 వ తరగతి, ఇంటర్ మార్కుల మెమో ఒరిజినల్ సర్టిఫికెట్లు ఉన్న బ్యాగ్ ఎక్కడో జారిపోయింది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ఇట్లు
వజ్రాల శ్యామ్ సుధాకర్ రెడ్డి,
S/o. రామిరెడ్డి , చిలుకూరి వారి గూడెం,
ఇంటి. నెంబరు.6-3, మైలవరం మండలం.
ఎన్టీఆర్ జిల్లా-521230. సెల్ నెం.9701899334.

డాక్యుమెంట్ పోయినది

పెనమలూరు మండలం, పెనమలూరు గ్రామం, డోర్ నెంబర్ 12-306కి చెందిన బలుసు జయలక్ష్మి. W/o శ్రీరామకృష్ణకు చెందిన పోరంకిలో వున్న స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్ పోయినది. సర్వేనెంబర్-451/1, డాక్యుమెంట్ నెంబర్ 651/2001 సంబంధించిన 149.5 చదరపు గజాలలోని స్థలానికి సంబంధించిన డాక్యుమెంటు పోయినది. ఇటీవల పెనమలూరు నుండి అవనిగడ్డ బస్టాండ్‌లో దిగి అక్కడనుండి నాగాయలంక బంధువుల ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయినది ఎవరికైనా దొరికిన యెడల దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో అప్పగించగలరు. లేదా. 8099559553 నెంబర్ కు ఫోన్ చేసి చెప్పగలరు

ఇట్లు,
బలుసు జయలక్ష్మి,
w/o శ్రీ రామకృష్ణ. పెనమలూరు.
పెనమలూరు(మండలం), కృష్ణాజిల్లా

ప్రకటన

నా క్లయింటు ఆంధ్రప్రదేశ్, ఎన్‌టిఆర్ జిల్లా, గొల్లపూడి గ్రామం, విజయవాడ రూరల్ మండలం, డోర్ నెం. 19-67, టెలికం కాలనీ కాపురస్తులైన పొట్ల నాగభూషణం తండ్రి : వెంకటేశ్వరరావు (లేటు) గారు నాకు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా గొల్లపూడి గ్రామం ఆర్.ఎస్. నెం. 158/2ఎ 0-02 శెంట్లు 158/2బి 0-33 శెంట్లు, 158/3 దాఖలా 0-15 శెంట్లు వెరశి 0-50 శెంట్లు గల పొలంను వడ్లమూడి చలపతిరావు వద్ద 27-3-2008న క్రయం పొంది వున్నారు. సదరు పొలం యొక్క రిజిస్ట్రేషన్ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నందు దస్తావేజు నెం. 1638/2008గా రిజిస్టర్ పొంది వున్నారు. మరియు 29-1-2013న నా క్లయింటు తమ్ముడు అయిన పొట్ల భాస్కరరావుకి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చియున్నారు. జి.పి. ఇచ్చిన భూమి (1) డాక్యుమెంట్ నెం. 6149/2005 (2) 1638/2008 (3) 2780/2008కి పవర్ ఇచ్చియున్నారు. సదరు జి.పి. డాక్యుమెంటు డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ విజయవాడ వారి ఆఫీసు నందు 22-2-2013న నమోదు చేసియున్నారు. డి.ఆర్ వారి ఎండార్స్‌మెంట్ నెం. జి1/178/2013 తేది: 22-2-2013 సదరు పైన తెలిపిన 2 దస్తావేజులు తీసుకొని సంచిలో పెట్టుకొని ఇబ్రహీం పట్నం వెళుచుండగా మార్గమధ్యలో దస్తావేజులు వున్న సంచి పోయినది. సదరు దస్తావేజులు వున్న సంచి గురించి ఎంత వెదికిననూ దొరకలేదు. కావున పైన తెలిపిన 1638/2008 దస్తావేజు మరియు డి.ఆర్. నెం. జి1/178/2013 జి.పి. ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నా అడ్రస్‌కు గాని, లేదా పైన తెలిపిన నా క్లయింటు అడ్రస్‌కు గానీ అందజేయ వలసినదిగా లేదా నా సెల్ నెంబర్‌కు ఫోన్ చేయవలసినదిగా కోరుతున్నాను.

ఇట్లు
గాలి అమర్‌నాథ్‌రెడ్డి,
అడ్వకేట్,
డోర్ నెం. 28-19-17, మహ్మద్ యాసీన్ వీధి,
అరండల్‌పేట, విజయవాడ - 520 002.
సెల్ : 9966470218

వేలం ప్రకటన

మహారాజశ్రీ నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.9/2023 ఇన్
ఓ.యస్.నెం. 235/2017

బిట్వీన్:
వేమూరి కేశవరావు ....పిటీషనర్/డి. హెచ్. ఆర్.
మరియు
వేముల పూర్ణ చంద్రరావు ....రెస్పాండెంట్/జె.డి.ఆర్.

పూర్వం కృష్ణాజిల్లా, ప్రస్తుతం యన్.టి.ఆర్.జిల్లా, విస్సన్నపేట సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, విస్సన్నపేట మండలం, కొండపర్వ గ్రామ ఆర్.యస్.నెం.179/2 దాఖలా య.1-02 సెంట్లు, ఆర్.యస్.నెం.180/3 దాఖలా య.3-93 సెంట్లు వెరశి 4-95 సెంట్ల మెరక మామిడి తోట భూమి పై తెలిపిన జే.డి.ఆర్. యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వుండి ఈ డిక్రీ బాకీ క్రింద జప్తు ఛార్జి కాబడి, వేలం కావలసియున్న ఆస్థికి హద్దులు:-

తూర్పు : రోడ్డు
దక్షిణం : వేముల కృష్ణ గారి మామిడి తోట
పడమర : వేముల నాగేశ్వరమ్మ గారి మామిడి తోట
ఉత్తరం : కోలేటి రాములు గారి మామిడి తోట
కొంతవరకు, కోలేటి అర్జయ్య గారి మామిడితోట కొంతవరకు

డి.హెచ్.ఆర్ విలువ య.1కి రూ. 3,00,000/-
అమీనా విలువ మొత్తము రూ. 15,00,000/-

పైన తెలిపిన ఆస్థిని శ్రీ కోర్టు వారు ది. 04-10-2024వ తేదీన ఉదయం 10:30 నికు బహిరంగ వేలం వేయుదురు. కావున కావాల్సినవారు పాడుకొనవచ్చును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

యమ్. రమేష్
డి. హెచ్. ఆర్. తరపు న్యాయవాది

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION): AT NUZVIDU.
O.S.No. 362/2021

Between:
UCO Bank,
Hanuman Junction Branch, Rep. By it's Branch Manager, Hanuman Junction ...... Plaintiff
And
M/s. Sri Vasavi Textiles .....Defendant
Address : M/s. Sri Vasavi Textiles, Rep. by its proprietor, Suryadevara Vasavi, D/o. Rama Rao, business at Block D3, S.No. 34/1B & 1C, Remalle Village, Krishna District - 521110

పై నెంబరు దావాలోని ప్రతివాదికి దావా సమన్లు శ్రీ కోర్టువారు పబ్లికేషన్ ద్వారా ఆర్డరు వేసి యున్నారు. కావున సదరు ప్రతివాది అయిన M/s శ్రీ వాసవి టెక్సటైల్స్, దాని యజమాని ద్వారా ప్రతినిధి, సూర్యదేవర వాసవి, ది. 17-10-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ముందు ప్రత్యక్షంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 17-10-2024

ఇట్లు
V.Raja Suresh,
Advocate,
D.No. 41-18-53, Krishnalanka,
Vijayawada-13, Cell:9346221022

ORIGINAL DOCUMENTS LOST

I, **Reddy Meghana Nalamalapu**, D/o **Ramgopal Reddy Nalamalapu**, camping at F1, Sandeep apartments, Pydiah St., Labbipet, VIJAYAWADA 520 010, lost a cover containing the following documents, when Iam travelling by a 2 wheeler from Pydiah St., Labbipet, Vijayawada towards P.W.D grounds on 23.09.2024 @ 11.30 am. If any body finds these documents, please hand them over at the above address. The cover lost, contains the following documents.

1. **Original Registered Document No. 4486/1989** in the name of my grand mother Yeruvu Bharathi
2. **Original Registered Document no. 4471/1989**, in the name of my mother Yeruvu Shanthi.

REDDY MEGHANA NALAMALAPU
F1, SANDEEP APARTMENTS,
PYDIAH ST., LABBIPET,
VIJAYAWADA 520 010. A.P.
DATE : 26.09.2024

మహారాజశ్రీ 14వ అదనపు జిల్లా జడ్జి మరియు ఫ్యామిలీ కోర్టు జడ్జి, విజయవాడ
G.W.O.P.No..61/2024

Between:
షేక్ ఆషా ..... పిటీషనరు
మరియు
నిల్ ..... రెస్పాండెంట్

పై పెంబరు పిటిషన్‌ను పిటీషనరు అయిన షేక్ ఆషా గారు, భర్త: లేటు షేక్ దాదావలి కుమారుడైన షేక్ ఆషిక్ మైనర్ అయినందున సదరు మైనరు పేరుతో ఉన్న షెడ్యూలు దాఖలా ఆస్తికి గార్డియన్‌గా ఉండి సదరు ఆస్తిని అమ్ముటకు అనుమతి నిమిత్తం పిటీషనరు పిటిషన్ దాఖలు చేయగా కోర్టువారు సదరు పిటిషన్‌ను ది.29.10.2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు పిటిషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల 14వ అదనపు జిల్లా జడ్జి మరియు ఫ్యామిలీ కోర్టు జడ్జి, విజయవాడ వారి యందు ది. 29.10.2024 వ తేదీన ఉదయం గం॥ 10.30లకు హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనియెడల పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, ఆర్.యస్.నెం. 68, 73, 74, 92, 95 ప్లాటు నెం. 3737, మున్సిపల్ వార్డు నెం. 18, పాత అసెస్మెంట్ నెం. 43018, కొత్త అసెస్మెంట్ నెం. 154030, డోర్ నెం.77-3-17 దాఖలా ఆస్తికి హద్దులు...
తూర్పు : మున్సిపల్ రోడ్డు
దక్షిణం : ప్లాటు నెం. 3736
పడమర : ప్లాటు నెం. 3732
ఉత్తరం : : ప్లాటు నెం. 3738
పై తెల్పిన నాలుగు హద్దుల మధ్య చ.గ. 72లు లేదా 60.20 చదరపు మీటర్లులో గల ఆర్.సి.సి బిల్డింగ్.

ఇట్లు
పి.వి. అమర్‌నాథ్, అడ్వకేట్
డోరు నెం.26-13-18,
యస్.బి.ఐ, ఎ.టి.యమ్ అప్‌స్టయిర్స్
ఫస్టు ఫ్లోరు, సన్యాసిరాజువీధి, గాంధీనగర్,
విజయవాడ - 520003. సెల్ నెం. 8977196057

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.
O.S.NO. 343 OF 2024

BETWEEN:
SRI. T. SANTOSH KUMAR, S/o. Sri T Nandappa, Aged about: 48 years, Occ; Business, R/o. H. No. 6-7-199/46B, Bansilapet, Secunderabad. ..Plaintiff
And
1. SRI. TUMMALA SATISH KUMAR, S/o. Sri. T. Sudhakar, Aged about: 34 years, Occ; Business, R/o. H. No. 12-11-1277/A, Warasiguda, Musheerabad Mandal, Secunderabad, Hyderabad-500061.
2. SRI. MARUPILLA ABILASH, S/o. Sri Marupilla Srinivas Rao, Aged about: 36 years, Occ; Business, R/o. H. No. 9-9-14, Marupilla Vari Lane, Brahmin Street, Kothapeta, Vijayawada (Urban) 520001,Krishna District, Andhra Pradesh.
..Defendants

To, Defendant No-2
2. SRI. MARUPILLA ABILASH, S/o. Sri Marupilla Srinivas Rao, Aged about: 36 years, Occ; Business, R/o. H. No. 9-9-14, Marupilla Vari Lane, Brahmin Street, Kothapeta, Vijayawada (Urban) 520001,Krishna District, Andhra Pradesh.

Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of money against the Defendants. The above Said case is posted to 17.10.2024 at 10.30 am. In the above Court, The said case is posted for your appearance before the said court at 10.30 A.M. if you failed to appear on 17.10.2024 either in person or through your counsel before the said Hon'ble Court, the matter will be decided in your absence.

// By Order Of the Court //
MOOLA MURALI MOHAN,
Advocate
Flat No-3, Dharani Sai Shelters,
Padmarao Nagar,
Secunderabad-500 025.
9848238766



క్రీడాదుస్తులు పంపిణీ చేస్తున్న కిషోర్‌బాబు

క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : నేటి ఉరుకుల పరుగుల యాంత్రిక జీవనంలో విద్యార్థుల శారీరక ఎదుగుదలతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆటల పోటీలలో పాల్గొననున్న విద్యార్థినీ విద్యార్థులకు కిషోర్ బాబు, కీర్తన ట్యుటోరియల్స్ అధినేత చంద్ర శేఖర్ నాయుడు ఆర్థిక సౌజన్యంతో స్పోర్ట్స్ యూనిఫారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ అజ్గర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.బి.కె. సుధారాణి, పిడిలు శ్రీ ఎం. హరి గోపాల్, శ్రీ ఎల్. దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛతా హి సేవ' పై కళాజాత

ప్రజాశక్తి-చల్లపల్లి : స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలపై కళాజాత కార్యక్రమం బుధవారం చల్లపల్లిలో పలు ప్రాంతాల్లో నిర్వహించారు. కళాభారతి కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో కళాకారులు స్వచ్ఛత, పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత వలన ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఉల్లాసంగా గడపవచ్చని కళా రూపంలో అవగాహన కల్పించారు. ఈ ప్రాంతంలోని వీధులను పరిశుభ్రంగా ఉంచాలని, ఇళ్ళలోని చెత్తను పంచాయతీ వారు ఏర్పాటుచేసిన బ్లాక్ లలోనే వెయ్యాలని సూచించారు. గ్రామాలలో రోడ్ల పక్క మొక్కలు నాటాలని వివరించారు. ఈ కళాజాతను గ్రామస్తులు ఆసక్తికరంగా తిలకించారు. పంచాయతీ కార్యదర్శి పీవీ.మాధవేంద్రరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎసిపి

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజయవాడ వెస్ట్‌జోన్ ఏసీపీ ఎన్.దుర్గారావు అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కొత్తపేట పోలీసుస్టేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆన్‌లైన్ మోసాలపై అవగాహనా సదస్సును బుధవారం ఆ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ఇటీవల ఆన్‌లైన్ ద్వారా మోసాలకు గురవుతూ లక్షలాది రూపాయాలను పోగొట్టుకుంటున్నారని చెప్పారు. ఆన్‌లైన్‌లో లోన్లు అందించే యాప్‌లు, ఇతర బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన మోసాలు వంటివి అధికంగా జరుగుతున్నాయన్నారు. ఏ బ్యాంకు వినియోగదారుడిని పాస్‌వర్డ్ లేదా ఆధార్, పాన్‌కార్డుల నెంబర్లు ఫోన్‌లో అడగవన్నారు. అలాగే మీకు తెలియని లింక్‌లు ఫోన్‌లు కనిపించినప్పుడు వాటిని క్లిక్ చేయకుండా ఉండాలన్నారు. యాప్ ద్వారా లోన్లు తీసుకొని పూర్తిగా చెల్లించినా ఇంకా అనేక రూపాల్లో వేదింపులు కొనసాగుతున్నాయన్నారు. ఇటువంటి అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమలో సైబర్ క్రైమ్ సీఐ పలివేల శ్రీనివాసరావు, కొత్తపేట సీఐ చిన్నకొండలరావు, సైబర్ క్రైమ్ ఎస్ఐ పద్మ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. పతంజలిశాస్త్రి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెస్ట్ జోన్ ఏసిపి దుర్గారావు

మత్తుపదార్థాల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి-ఉంగుటూరు : మత్తు వదిలి తేనే భవిష్యత్తు బాగుంటుందని, మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని ఉంగుటూరు ఎంపీపీ వడ్లమూడి సరోజిని అన్నారు. బుధవారం పొట్టి పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సరోజినీ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల జీవితం నాశనం అవుతుందని, తెలిసో తెలియకో స్నేహితుల ఒత్తిడితో నూ ఏ ఇతర వ్యక్తులు కానీ మాదకద్రవ్యాలు పై ప్రలోభ పెడితే తిరస్కరించాలని అన్నారు. విద్యార్థి దశలో ఒక్కసారి ధూమపానం, మద్యం సేవించడం, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కంగిపోతామన్నారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గొళ్ళమూడి శేఖర్‌బాబు, నీ తోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ డి విజయ రాణి, పాఠశాల హెచ్ ఎం ఎం శివ లక్ష్మి కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.



మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యంకు నివాళి



ఎస్పీ బాలసుబ్రమణ్యం చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పిస్తున్న బుద్ధ ప్రసాద్, నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రముఖ సినీ నేపథ్య నాయకులు కీర్తిశేషులు ఎస్పీ బాలసుబ్రమణ్యం తెలుగు సినీ సంగీతాన్ని సుసంపన్నం చేశారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కొని యాడారు. బుధవారం బాలసుబ్రమణ్యం వర్ధంతిని పురస్కరించుకొని బాలు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ బాల సుబ్రహ్మణ్యం తెలుగు సినీ ప్రేక్షకులకు మరువలేని మరుపురాని పాటలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండల వెంకట్రావు, జనసేన జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఎఎంసి మాజీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు గాంధీ క్షేత్రం కార్యదర్శి మతి శ్రీనివాసరావు, కూనప రెడ్డి చంద్రశేఖర్ ,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు


హామీల అమలులో ప్రభుత్వం విఫలం : కాంగ్రెస్



ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటి ఆధ్వర్యంలో బుధవారం" థాళీ బజావో " నినాదంతో నిద్రపోతున్న ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన తెలుగుదేశం ప్రభుత్వాన్ని మేలుకొలిపే విధంగా ప్లేట్లు గరిటెలతో శబ్దం చేస్తూ, కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గొల్లు కష్ణ మాట్లాడుతూ వంద రోజుల పరిపాలనలో భాగంగా ఎన్నికల హామీలు ముందుగా చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను తుంగలో తొక్కారన్నారు. ఎన్నికల ముందు ఆర్భాటంగా హామీలు ఇవ్వటమే కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడానికి కనీసం ప్రయత్నం కూడా చేయటం లేదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మచిలీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ మతిన్, పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలిసెల సుబ్రహ్మణ్యం, పెడన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గన్నవరం : పేద విద్యార్థికి 25 వేల రూపాయలు ఆర్థిక సహకారాన్ని మానవతా హనుమాన్ జంక్షన్ కార్యాలయంలో బుధవారం అందించారు. మండవల్లి మండలం గన్నవరం గ్రామానికి చెందిన మందపాటి నాగ రామాంజనేయులు కుమార్తె లక్ష్మీశరణ్యకు అందించారు. మానవత రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ గూడపాటి జయరామ చంద్రరావు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలో పాపవి నాశనం గ్రామంలోని ఆది ఆంద్ర ఫీల్డ్ సొసైటీ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఇటీవల కష్ణ నది వరదలకు పాడైనా లంకభూముల్లోని విద్యుత్ లైన్లను పునరుద్ధరణ కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. 420 కుటుంబాల వారు పండించుకుంటున్న లంక భూముల్లో కరెంటు స్తంబాలు వరదల వల్ల విరిగిపోవడంతో వాటిని మరలా ప్రభుత్వం వారి చొరవతో కొత్తగా స్తంబాలు వేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బుర్రె.ఏసుబాబు, ఆరిగ.రంగారావు, మన్నెం.కిషోర్ కుమార్, కండెల్ల.భాస్కరరావు, కుంపటి. ఆనందరావు, మన్నెం.విక్రమరావు, మునిపల్లి రమేష్ పాల్గొన్నారు.

బెల్ట్‌షాప్ నిర్వాహకుడు అరెస్టు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం ఉప్పులూరు గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న అన్నే సీతారామయ్యని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 50 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. మండలంలో ఎక్కడైనా అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

వీల్ చైర్ అందజేత

ప్రజాశక్తి ఉయ్యూరు : ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడి కొంతకాలంగా నడవలేని స్థితిలో ఉన్న పులవర్తి అనంతలక్ష్మికి మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వీల్ చైర్ సంస్థ అధ్యక్షుడు సాకి రాజేశ్, కొలసాని రవికుమార్ శివాలయం మాజీ చైర్మన్ చిందా కుటుంబ రాజు ద్వారా బుధవారం అందజేశారు. మానవసేవే మాధవ సేవగా భావించి సంస్థ ద్వారా సేవాకార్యక్రమాలు చేయడం అభినందనీయమని కుటుంబరాజు అన్నారు. సంస్థ ఉపాధ్యక్షుడు పారుపూడి శివకష్ణ, సభ్యులు అనిల్ కుమార్, పవన్మణికుమార్, శ్రీకుమార్, నాగేశ్వరరావు, నరేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-నాగాయలంక : 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగాయలంకలో బాల బాలికలకు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. వీటిలో ఖోఖో సీనియర్ గర్ల్స్ అండర్ 17 విభాగంలో టి సుజిత, సిహెచ్ రేష్మ, ఎం హారిక, సాయి, టి భావన, వి సౌజన్యలు నియోజవర్గ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైయ్యారు. అండర్ 17 ఖోఖో బాలుర విభాగంలో ఆర్ హరీష్ పి అభినవ్, వి చందు, ఎస్ హరినాథ్‌లు, నియోజవర్గ స్థాయి అండర్-14 ఖోఖో బాలికల విభాగంలో పి లాస్య, ఎన్ దివ్యశ్రీ, కే అనురాధ, పి సుహాసిని, డి నక్షత్ర, ఎస్ నవ్య శ్రీ లు నియోజవర్గ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు.

సంక్షేమ పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై ఆకునూరులో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను తహసీల్దార్ సురేశ్ కుమార్ వివరించారు. ఆకునూరు సర్పంచ్ గోలి వసంతకుమార్, పార్టీ నాయకులు వి.వెంకటేశ్వరరావు, పి. మురళీకష్ణ, స్టాండ్లీ బా బు, వీఆర్వో ఎం. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ మండలం లోని ప్రతి గ్రామంలోని రోడ్లను పూర్తిస్థాయిలో బాగుచేస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. బుధవారం గుడివాడ మండలంలోని బిళ్ళపాడులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, రూరల్ మండల తెలుగుయువత అధ్యక్షుడు కర్రే వెంకటగిరి, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు.మండల టిడిపి అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి (చంటి), మండల ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, పునుకొల్లు పాపయ్య చౌదరి, తాసిల్దార్ రంగారావు, ఎంపీడీవో పి సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-ఘంటసాల : గృహ నిర్మాణాలు వేగవంతం చేసేలా ప్రత్యేక అధికారులు కషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.సుబ్బారావు సూచించారు. బుధవారం మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిడివో, గృహనిర్మాణ సంస్థ ఏఈ సురేంద్ర మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడు తూ మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి అధికారులను 13 సచివాలయాలకు స్పెషల్ ఆఫీసర్లుగా నియమించామన్నారు. గహనిర్మాణ సంస్థ ఏఈ సురేంద్ర ,మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై ఎంఎల్ఎ దురుసు ప్రవర్తనపై నిరసన

• తిరువూరులో ప్రదర్శన, ధర్నా

ప్రజాశక్తి-తిరువూరు: పాత్రికేయులపై తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు దురుసు ప్రవర్తనకు నిరసనగా బుధవారం తిరువూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద పాత్రికేయులు ప్రదర్శన నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఎపియుడబ్ల్యూజె, ఎపియుడబ్ల్యూజెఎఫ్, ఏపీఎంపిఎ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత తిరువూరు పట్టణంలో బోసుబొమ్మ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు నగర పంచాయతీ కార్యాలయం మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన ధర్నాలో యూనియన్ల నాయకులు వెంకట్రావు, బొడ్డు విజయబాబు మాట్లాడుతూ పాత్రికేయులకు ఎమ్మెల్యే కొలికపూడి విలేకర్లకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంఎల్ సానుకూలంగా స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఎ.కొండూరు మండలంలో అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్, ఇసుక విషయంపై కథనాలు రాసిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌పై ఎమ్మెల్యే రెచ్చిపోయి మాట్లాడారని, తాను ఒక ఎమ్మెల్యేను అనే విషయాన్ని కూడా మర్చిపోయి సభ్యత, సంస్కారం లేకుండా దుర్భాషలాడారని గుర్తుచేశారు. ఒకవేళ ఆ కథనం వాస్తవం కాకపోతే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, వ్యక్తిగత దూషణలకు దిగటం, పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించడం తగదన్నారు. కొలికిపూడి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, పాత్రికేయులకు క్షమాపణ చెప్పాలని, ఈ విషయంలో టీడీపీ రాష్ట్ర నాయకత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. పాత్రికేయుల ధర్నాకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు ఎస్.నాగేశ్వరరెడ్డి, వైసిపి నాయకులు చలమాల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెపాటి శ్రీనివాసరావు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల యూనియన్ల నాయకులు ఎం.గోపీ, బద్రి, ఎం.వి. నారాయణ, సైదులు, విజయ్, చెన్నారావు, కృష్ణారెడ్డి, పి.మహేష్, బి.వెంకటే శ్వరావు, మురళీ, అంజియ్య, రాంమోహన్, రెహమాన్, నగర పంచాయతీ వైస్ చైర్మన్ గుమ్మా వెంకటేశ్వరీ, కౌన్సిలర్ల మూడు దుర్గావు, మోదుగు ప్రసాద్, పరసా శ్రీనివాసరావు, జడ్పీటీసీ యరమల రామచంద్రారెడ్డి సిపిఎం నాయకులు పంతంగి శ్రీనివాసరావు, ఆకుల రవి, ఎం.చింతయ్య, నాగుల మీరా తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న పాత్రికేయులు

ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో జివిజె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్టీఆర్ జిల్లా గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగ్గయ్యపేట మండలం, నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, నేటి పోటీ ప్రపంచంలో క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి, మంచి ఆరోగ్యానికి ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కంచేటి గీతారాణి, బేరం సైదేశ్వరరావు, పూసల పుల్లారావు మరియు నాయకులు మెడక కోటేశ్వరరావు, పితాని శ్రీనాథ్ పాల్గొన్నారు.



కౌలురైతు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కంచికచర్ల: కొత్తపేట గ్రామంలో అప్పులు బాధ తాలలేక ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు మందా శివయ్య (45) కుటుంబ సభ్యులను మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు బుధవారం పరామర్శించారు. శివయ్య ఐదెకరాలు కౌలుకు తీసుకొని పత్తి పంట సాగు చేశాడు. ఇటీవల వచ్చిన భారీ వర్షాలు, వరదలకు పంట నీట మునిగి తుడుచుపెట్టుకుపోయింది. దీంతో అప్పులు తీర్చే మార్గంలేక మనస్తాపం చెంది మంగళవారం సాయంత్రం పురుగుల మందు తాగి మృతిచెందాడు. శివయ్యకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. టిడిపి మండల అధ్యక్షుడు కోగంటి బాబు, తహశీల్దారు జాహ్నవి, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గుదే నరేష్, ఎంపీటీసీ సభ్యులు ఎంపరాల వెంకటేశ్వరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మంద స్వామి, మాజీ సర్పంచ్ గంధం రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



బాలుని వైద్యానికి చెక్కు అందజేత


ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో ఆర్టీసీ కాలనీలో ఇటీవల వచ్చిన వర్షాలకు వరద నీరు ఇళ్లలోకి చేరడం కారణంగా కొత్త భవదీప్ కాలు ఇన్ఫెక్షన్ అయితే ఒక కాలు పూర్తిగా తొలగించారు. రెండో కాలుకు ఇన్ఫెక్షన్ రావడంతో ఎమ్మెల్యే తాతయ్య అభ్యర్థన మేరకు బాలుడి వైద్యానికి రూ.10 లక్షలు సిఎం సహాయ నిధి మంజూరైంది. బుధవారం చెక్కు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ కాకాని వెంకటరత్నం కళాశాల లో బుధవారం ఎన్‌సిసి న్యూ ఎన్రోల్మెంట్ జరిగింది. విద్యార్థులకు రన్నింగ్, పుష్అప్స్ రిటన్ టెస్ట్ లలో పోటీలను నిర్వహించారు. అర్హత పొందిన 32 మంది విద్యార్థులను ఎన్రోల్ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా 17 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్ట్నెంట్ కల్నల్ జిసి పాండే కళాశాలకు విచ్చేసి ఎన్‌సిసిపై అవగాహన కల్పించారు. తగు సూచనలు సలహాలు అందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాయప్ప, ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ పులి రజనీకాంత్ పాల్గొన్నారు.

సినిమా థియేటర్లు తనిఖీ

ప్రజాశక్తి-నందిగామ: శుక్రవారం విడుదల కానున్న దేవర సినిమాకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సినిమా షోలు వేయాలని, టికెట్లు అమ్మాలని, నిబంధనలు విరుద్ధంగా సినిమా టికెట్లు అమ్మితే చర్యలు తప్పవని తాసిల్దార్ నూతక్కి సురేష్ బాబు సినిమా థియేటర్ల యాజమాన్యానికి తెలిపారు. తాసిల్దార్ ఆదేశాలతో ఆర్ఐ వేణికుమారి, వీఆర్వోలతో కలిసి నందిగామ లో దేవర సినిమా ఆడే థియేటర్లను పరిశీలించారు. టికెట్ వెయ్యి రూపాయలకు అమ్ముతున్నారని సమాచారం మేరకు నిబంధనకు ఉల్లంఘించిన వారికి కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ సిబ్బంది హెచ్చరించారు.


సిబ్బందితో మాట్లాడుతున్న అధికారులు

చెకుముకి పరీక్షకు విశేష స్పందన


రెడ్డిగూడెంలో...

ప్రజాశక్తి-తిరువూరు: విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు పెంచడానికి విద్యా శాఖ సౌజన్యంతో ప్రతి ఏటా జనవిజ్ఞాన వేదిక నిర్వ హించే చెకుముకి పాఠశాల స్థాయి పరీక్షకు విశేష స్పందన లభించినట్లు జెవివి మండల ప్రధాన కార్యదర్శి డి.సుదర్శన్ తెలిపారు.బుధవారం జరిగిన పరీక్షకు మండల పరిధిలోని 16 ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల నుండి 8, 9, 10వ తరగతులు చదువుతున్న 1600 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు ఎం.సుధాకర్, కె. పాపారావు, సుభానీ, ఎస్.ఉషారాణి, భరతకుమారి తదితరులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్టు స్థానిక గీతాంజలి హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ టెస్టులో 982 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యులు జి. మల్లికార్జునరెడ్డి తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయా స్థాయిలలో బహుమతులు ఉంటాయని ఆయన తెలిపారు. **గంపలగూడెం:** విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడమే జెవివి ప్రధాన లక్ష్యం అని గంపలగూడెం మండల అధ్యక్షుడు బి.సైదులు పేర్కొన్నారు. జెవివి ఆధ్వర్యంలో గురువారం మండల వ్యాప్తంగా 13 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల నుండి విద్యార్థులు చెకుముకి పోటీల్లో పాల్గొన్నట్లు చెప్పారు.


గంపలగూడెంలో...

అమ్రితసాయిలో సెల్ఫ్ మేనేజ్‌మెంట్‌పై సదస్సు

ప్రజాశక్తి-కంచికచర్ల: పరిటాల పరిధిలోని అమ్రితసాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సెల్ఫ్ మేనేజ్ మెంట్‌పై మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హరే కృష్ణ గోకుల క్షేత్రమ్, యూత్ విభాగ అధిపతి, అక్షయ పాత్ర ఫౌండేషన్ వాలంటీర్ మహాక్రతు దాసా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని, ఆ లక్ష్యంపై దృష్టి పెట్టి సానుకూల దక్పథంతో నిరంతరం శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శశిధర్, సెక్రటరీ కె రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-వత్సవాయి: సింగవరం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి కోతకు గురైంది, చెరువు కట్ట దగ్గర ప్రమాదాలకు నిలయంగా మారింది. దీనిపై 22న ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనంపై గ్రామ సర్పంచి ప్రశాంతి సురేష్, అధికారులు స్పందించి మట్టిని తొలగించి కోతకు గురైన రహదారిని పూడ్చివేశారు. ఈ సందర్భంగా వాహనదారులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యక్తిగత సమాచారం ఇవ్వొద్దు : సిఐ

ప్రజాశక్తి-తిరువూరు: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాని తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గిరిబాబు అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తీరువురులోని శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సైబర్ నేరాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ గుర్తుతెలి యని వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేస్తే వ్యక్తిగత సమా చారం ఇవ్వద్దని తెలిపారు. బ్యాంకుల నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి సైబర్ నేరగాళ్లు మోసపూరితంగా వ్యవహరిస్తున్నందున ఓటీపీ, సీవీవీ నెంబర్లు, పాస్వర్డ్ ఎవరికీ చెప్పకూడదని సూచించారు. సైబర్ మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువత పనిచేయాలన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని, కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఎస్ ఐ సత్యనా రాయణ, కళాశాల కరస్పాండెంట్ నాగేశ్వరరావు ప్రిన్సిపాల్ రంగ నాగేంద్రబాబు పాల్గొన్నారు.


విద్యార్థులను ఇంటికి పంపడం సబబు కాదు : ఎస్‌ఎఫ్ఐ

ప్రజాశక్తి-నందిగామ: ముప్పాళ్ల గురుకుల పాఠశాలలో విద్యార్థులను ఇంటికి పంపడం సబబు కాదని ఎస్ఎఫ్ఐ నాయకులు మండిపడ్డారు. బుధవారం ముప్పాళ్ల గురుకుల పాఠశాల వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపినాయక్ మాట్లాడుతూ జిల్లా అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ముప్పాళ్ల గురుకుల పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల 8వ తరగతి చదువుతున్న కస్తాల అపర్ణ మృతిచెందిందని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేకపోవడం వల్ల ఈ ఘటన జరిగిందని తెలిపారు. దీని మీద రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేష్, షేక్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసితో ఉత్తమ భవిష్యత్తు

ప్రజాశక్తి-వన్‌టౌన్ : ఎన్‌సిసి ద్వారా విద్యార్థులకు ఉత్తమమైన భవిష్యత్ సొంతమవుతుందని 17వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ జీసీ పాండే అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో నూతన విద్యా సంవత్సరం ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి లెఫ్టినెంట్ కల్నల్ జీసీ పాండే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాతపరీక్ష, దేహధారుఢ్య పరీక్షలు, రన్నింగ్, వంటి వివిధ అంశాల్లో పోటీలను నిర్వహించి ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీసీ పాండే మాట్లాడుతూ ఎన్‌సీసీ ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగుతారన్నారు. అదే క్రమంలో వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు సైతం లభిస్తాయన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దటానికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ కేబీఎన్ కళాశాలలో అనేక దశాబ్ధాలుగా ఎన్‌సీసీ విభాగం కొనసాగుతుందన్నారు. ఎంతో మంది విద్యార్థులను జాతీయ స్థాయిలో ఉన్నతంగా తీర్చిదిద్దిన చరిత్ర కళాశాల ఎన్‌సీసీ విభాగానికి ఉందన్నారు. బెటాలియన్ సుబేదార్ మేజర్ మహీందర్‌సింగ్, సుబేదార్ సురేష్‌చౌదరి, హవాల్దార్ నేత్ర తదితరులు ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జీ. కష్ణవేణి తదితరులు పాల్గొనగా కార్యక్రమాన్ని ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ కేపీటీ విజయభాస్కర్ నిర్వహించారు.





పోస్టల్ ఇన్సూరెన్స్ చెక్కును పండ్ల వర్తక సంఘం సభ్యులకు అందజేస్తున్న దృశ్యం

మృతుని కుటుంబానికి బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : పండ్ల వర్తక సంఘం కోసం అహర్నిశలు పనిచేస్తున్న మాజీ కౌన్సిలర్ గోకరకొండ బలరామ్ అసంఘటిత కార్మికులైన 300 మందికి పోస్టల్ ఇన్సూరెన్స్‌ను తన సొంత డబ్బులు వెచ్చించి కట్టడం వల్ల మృతి చెందిన నైనాల సాయిదుర్గాప్రసాద్ కుటుంబానికి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా పథకం ద్వారా 2లక్షల రూపాయిల చెక్కును పోస్టల్ శాఖ అందించడం గొప్ప విషయమని మాజీ కౌన్సిలర్ నెరుసు చింతయ్య అన్నారు. బుధవారం స్థానిక తంతి తపాల కార్యాలయంలో ఈ మేరకు రూ.2లక్షల చెక్కును నైనాల సాయి కుటుంబ సభ్యులకు గోకరకొండ బలరామ్, నెరుసు చింతయ్యల చేతుల మీదుగా తపాలశాఖ సూపరింటెండెంట్ చల్లా అప్పారావు, ఐపిపిడి మేనేజర్ గణేష్, పోస్టుమాస్టర్ ఫణికుమార్‌లు అందజేశారు. పండ్లవర్తక సంఘం సభ్యులు పెద్ద కిషోర్, ముగసాల అప్పన్న, పిడుగు గోపి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర, సాంకేతిక విషయాలపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఇస్రో, విజ్ఞాన భారతి సంయుక్తంగా నిర్వహిస్తున్న'స్పేస్ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని స్థానిక ఎఎఎన్ఎమ్ వివిఆర్ఎస్ఆర్ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ ఇద్దరు వైస్ ప్రిన్సిపాల్స్ డా. పి. కోదండ రామారావు, డా. ఎమ్.ఆర్.సి.హెచ్. శాస్త్రి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన 2024 జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మిద్దె శ్రీనివాసరావు విద్యార్థులకు శాస్త్ర, సాంకేతిక విషయాలపట్ల ఎలా అవగాహన చేసుకోవాలో వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మొత్తం 330 మంది విద్యార్థులు, ఎస్.ఇ.ఆర్.ఎమ్. హై స్కూల్ నుండి 50 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని మన దేశం ప్రయోగించిన వివిధ శాటిలైట్స్, వాటి ఉపయోగాలు



పి.ఎస్.ఎల్.వి, జి.ఎస్.ఎల్.వి. మొదలగువాటి గురించి తమ అవగాహనను పెంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సాతులూరి లీనా, వైస్ ప్రిన్సిపాల్ జి.ఎమ్. సత్యబాబు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నిత్యాన్నదానానికి విరాళాలు భారీగా వస్తున్నాయి. బుధవారం ఖమ్మం వాస్తవ్యులు ఎన్నాకుల వెంకట రాఘవేంద్ర మణికంఠ వెండి గిన్నె -1, వెండి ఉద్ధరిణి -1, వెండి మారేడు దళం దండ -1, 210 గ్రాములు బరువు కలిగిన (సుమారు 20,000 రూపాయలు) వెండి వస్తువులను డిప్యూటీ కమిషనం, కార్య నిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాద రావు కి అందజేశారు. అలాగే గుంటూరు జిల్లా, తెనాలి వాస్తవ్యులు కొడాలి ప్రతాప్ కుమార్



విరాళం అందిస్తున్న దృశ్యం

సంధ్యారాణి దంపతులు వారి కుమారుడు షణ్ముఖ గణేష్ పేరున లక్ష రూపాయలు అందజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు.

సంచార సైన్స్ విజ్ఞాన ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : సైన్స్ పట్ల విద్యార్థుల్లో మక్కువ పెంచి వారిలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి సంచార సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగ పడతాయని మచిలీపట్నం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి బి. శేఖర్ సింగ్ అన్నారు.స్థానిక జైహింద్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సంచార సైన్స్ విజ్ఞాన ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్దులకు సైతం సన్స్ పట్ల మక్కువ పెంచడంతో పాటు వారిలో అవగాహన పెంచడానికి ఇటువంటి సంచార సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలు ఎంతగానో దోహద పడతాయన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్దులు కూడా ఇలాంటి ప్రదర్శనలను సద్వినియోగం చేసుకుని వారిలో ఉన్న సజనాత్మక పెంచుకోవాలని సూచించారు.



సైన్స్ ప్రదర్శన ప్రారంభిస్తున్న ఉప విద్యాశాఖాధికారి బి. శేఖర్ సింగ్

విజ్ఞానాన్ని పంచిన సంచార సైన్స్ ప్రదర్శన

- మచిలీపట్నంలో జైహింద్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు
- ఆసక్తిగా తిలకించిన విద్యార్థులు
- ఏర్పాటుపై ఉపాధ్యాయుల అభినందనలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రీజనల్ సైన్స్ సెంటర్ తిరుపతి,సెల్యూలర్ సెంటర్ మైక్రో బయాలజీ, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంచార విజ్ఞాన ప్రదర్శనలు అటు ఉపాధ్యా యులను, ఇటు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంటు న్నాయి. ప్రత్యేకంగా విద్యార్థుల మేధో శక్తి పెంపునకు ఉపకరిస్తున్నట్లు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక జైహింద్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటుచేసిన సంచార సైన్స్ విజ్ఞాన ప్రదర్శన వీక్షించడానికి నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు పోటెత్తారు. జన విజ్ఞాన వేదిక కృష్ణా జిల్లా కార్యదర్శి సునీల్ మైత్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ విజ్ఞాన ప్రదర్శనలో మచిలీపట్నం నగరంలోని జైహింద్ సెకండరీ పాఠశాల, జైహింద్ మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, కాలేఖాన్ పేట ప్రభుత్వ హైస్కూల్, శ్రీ రామకష్ణ పబ్లిక్ స్కూల్ ,నుండి సుమారు వెయ్యి మంది విద్యార్థిని ,విద్యార్థులు ఈ విజ్ఞాన ప్రదర్శన వీక్షించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమకు తెలియని ఎన్నో విషయాలు ఈ విజ్ఞాన ప్రదర్శన ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు విజ్ఞాన

ప్రదర్శనలు తిలకిస్తున్న విద్యార్థులు





ప్రదర్శనలు తిలకిస్తున్న విద్యార్థులు



ప్రదర్శనలు గురించి విద్యార్థులకు వివరిస్తున్న ఉపాధ్యాయిని

ప్రదర్శనలో పొందుపరిచిన జన్యువు బి ఆరోగ్య సంధానం విషయాలపై విద్యార్థులకు వివరించారు. మనుషులలో జన్యు పరమైన లోపాలు ఎందుకు వస్తాయి.. అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి..అలాగే పిల్లల్లో రక్త హీనత ఎందుకు వస్తుంది.. నివారణ చర్యలు ఇలా అనేక ఉపయోగ కరమైన విషయాలు విజ్ఞాన ప్రదర్శనలో ఏర్పాటు చేయడంతో విద్యార్దులు ఎంతో ఆసక్తి తో తిలకించారు. విద్యార్దులకు ఎంతో ఉపయోగ పడే ఈ సంచార విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేసినందుకు జనవిజ్ఞాన వేదికను పలు పాఠశాలల ఉపాద్యాయులు అభినందించారు.

పోటీ పరీక్షలకు చాలా ఉపయోగకరం

టి. వేంకటేశ్వరమ్మ, తొమ్మిదవ తరగతి, జై హింద్ సెకండరీ పాఠశాల



ఇటువంటి విజ్ఞాన ప్రదర్శనలు వీక్షించడం వల్ల తెలియని విషయాలు తెలుసుకోవచ్చు. అలాగే పోటీ పరీక్షలలో పాల్గొన వచ్చుని, తద్వారా మనం చదువులో మరింత రాణించడానికి అవకాశం ఉంటుంది.

విజ్ఞాన ప్రదర్శన చాలా బాగుంది

పి.సంతోష్, 9వ తరగతి, జై హింద్ సెకండరీ పాఠశాల



విజ్ఞాన ప్రదర్శన చాలా బాగుంది. ఇటువంటి ప్రదర్శన అప్పుడప్పుడు పెడితే ఇంకా బాగుంటుంది. ఈ ప్రదర్శన ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. ప్రదర్శనలో తెలియని వాటిని ఉపాధ్యా యులను అడిగి తెలుసుకున్నాను.

విజ్ఞాన ప్రదర్శన నిర్వహించడం ఆనందంగా ఉంది

ఎన్‌విఎస్ సూర్యనారాయణ, జైహింద్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



సైన్స్ పట్ల విద్యార్థులకు మక్కువ పెంచి తెలియని విషయాలు తెలియజేయడానికి ప్రభుత్వాలు విద్యార్థుల వద్దకే విజ్ఞాన ప్రదర్శనలు పంపించడం శుభ పరిణామం. ఇటువంటి విజ్ఞాన ప్రదర్శన మా పాఠశాలలో పెట్టడం ఎంతో ఆనందంగా ఉంది. దూర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు విజ్ఞాన ప్రదర్శనలు వీక్షించే అవకాశం ఉండదని, కాబట్టి వాళ్ల దగ్గరికె వెళ్లి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మొబైల్ వ్యాన్ ద్వారా సంచార విజ్ఞాన ప్రదర్శన నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

విద్యార్థులకు చాలా ఉపయోగకరం

వి విజయలక్ష్మి, సైన్స్ టీచర్ కాలేఖాన్ పేట హైస్కూల్



ఇటువంటి విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థిని విద్యా ర్థులకు ఎంతో ఉపయోగపడతాయి. విద్యార్థులు తెలియని విషయాలు ఎన్నో తెలుసుకోవచ్చు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు చాల ఉపయోగ కరంగా ఉంటుంది. ఈ విజ్ఞాన ప్రదర్శనలో వంశ పారంపర్యంగా వచ్చే లోపాలు, రక్త హీనత అధిగమించే విషయాలు ఈ విజ్ఞాన ప్రదర్శనలో తెలుసుకోవచ్చాన్నారు.

ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చు

ఖతిజాబి, సైన్స్ ఉపాధ్యాయురాలు, జైహింద్ సెకండరీ పాఠశాల



ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థులు వీక్షించడం వల్ల ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలుసు కుంటారని దీని వల్ల వారికి అవగాహన కలుగుతుం దన్నారు. అలాగే సైన్స్ గురించి కూడా అవగాహన పెరుగుతుందని జైహింద్ సెకండరీ పాఠశాల సైన్సు ఉపాధ్యాయురాలు ఖతిజాబి తెలిపారు.

కోతకు గురైన పంట భూములను బాగు చేయాలి

కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల డిమాండ్



పంట భూములను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఇటీవల వచ్చిన వర్షాలు, వరదలకు మండలంలోని పాలేరు పరివాహక ప్రాంతంలో గల గ్రామాలలో కోతకు గురైన పంట భూములను ప్రభుత్వమే బాగు చేసి రైతులను ఆదుకోవాలని కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు చనుమోలు సైదులు, కోటా కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బలుసుపాడు, అన్నవరం, రెడ్యానాయక్ తండ, బూదవాడ గ్రామాలలో కోతకు గురైన పంట భూములను రైతులతో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం కోతకు గురై నష్టపోయిన రైతులతో పంట భూములను బాగు చేయించాలని కోరుతూ తహసిల్దార్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలేరు పొంగి ప్రవహించడం వల్ల ఆయా గ్రామాల్లో రైతులు, కౌలు రైతులు సాగు చేసుకుంటున్న సాగుభూమి కోతకు గురై తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ వరద నీటిలో పైప్‌లైన్‌లు, మోటార్లు సుమారు 500 వరకు వరద నీటిలో కొట్టుకుపోయి నష్టపోయారన్నారు. ప్రభుత్వం వరద నష్టాన్ని అంచనా వేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం రెండు, మూడు రోజుల్లో పంట నష్ట పరిహారాన్ని రైతుల బ్యాంకు ఎకౌంట్లో వేస్తామని ప్రకటించింది తప్ప ఇంతవరకు వేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంకోతకు గురైన భూములను అంచనా వేసి నష్టపరిహారాన్ని చెల్లించాలని లేకపోతే పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద బాధిత రైతులతో కలిసి ఈ నెల 30వ తేదీన ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శులు దంతాల వెంకటేశ్వర్లు, కోటా కృష్ణ, నాయకులు భాస్కర్, పాపయ్య, రైతులు గుగులోతు శ్రీను, పవన్, భూక్య బిక్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వికలాంగ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ, డోలాస్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో నందిగామ లో గల ప్రత్యేక అవసరాల కలిగిన దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులకు బ్యాగ్గులు పలకలు బలపాలు స్నాక్స్ బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ, డోలాస్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ పగిడిపల్లి మణి ఆనంద్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ పగిడిపల్లి దేవ సహాయం, నందిగామ మండల విద్యాధికారి పద్మ , పాఠశాల రిసోర్స్ పర్సన్స్ కె వి నాగమల్లేశ్వరరావు, శారద తదితరులు పాల్గొన్నారు.

29న టెట్ హిందీ ఆన్‌లైన్ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి-విజయవాడ : హిందీసేవా సదన్ ఆధ్వర్యంలో ఈ నెల 29న ఆదివారం మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు హిందీ సేవాసదన్ యాప్‌లో రాష్ట్రస్థాయి టెట్ హిందీ ఆన్‌లైన్ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు హిందీ సేవాసదన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 5వ తేదీన ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న టెట్ హిందీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఈ మోడల్ టెస్ట్‌తో ఆన్‌లైన్‌లో పరీక్షా విధానం, సమయపాలనపై సంపూర్ణ అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. హిందీ సేవాసదన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఆన్‌లైన్ మోడల్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9581386150, 9553677119 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

'సర్పంచ్ పట్ల ఎంఎల్‌ఎ తీరు బాధాకరం'

ప్రజాశక్తి-తిరువూరు: చిట్టేల గ్రామ సర్పంచి తుమ్మ లపల్లి శ్రీనివాసరావును ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు బహిరంగంగా దుర్భాషలాడి, అతన్ని టీడీపీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడాన్ని ఆ పార్టీకి చెందిన నాయకులు తీవ్రంగా ఖండించారు. శ్రీనివాసరావును సస్పెండ్ చేసే అధికారం ఎమ్మెల్యేకు ఉందా అని నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, బొంతు మాధవరావు ప్రశ్నించారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ చిట్టేలలో ఓటమి ఎరుగని శ్రీనివాసరావును ఎమ్మెల్యే అసభ్య పదజాలంతో దూషించి అవమానించడాన్ని తప్పుబట్టారు. జరిగిన పరిణామాలకు ఎమ్మెల్యే బాధ్యత వహించాలన్నారు.

నేడు జనసేనలోకి ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, వైసిపి నాయకులు సామినేని ఉదయభాను గురువారం జనసేన పార్టీలో చేరనున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరనున్న సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు జగ్గయ్యపేట నుండి మంగళగిరి వరకు ర్యాలీ నిర్వహించనున్నారు.

మాజీ సైనికుడి మృతికి నివాళి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామకు చెందిన మాజీ సైనికులు, రిటైర్డ్ ఎస్‌బిఐ బ్యాంకు ఆఫీసర్ బొంతు రఘురామిరెడ్డి (79) బుధవారం ఆకస్మికంగా మృతిచెందారు. రఘురామిరెడ్డికి భార్య, కుమారుడు, కుమార్తెలు ఉన్నారు. రఘురామిరెడ్డి ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో 24 సంవత్సరాలు , ఎస్‌బిఐలో 20 సంవత్సరాలు విధులు నిర్వర్తించారు. నందిగామ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య, మాజీ సైనికులు వాసిరెడ్డి ప్రసాద్, కోటేశ్వరరావు, బ్యాంకు ఆఫీసర్ లు, ఉద్యోగులు, తదితరులు రఘురామిరెడ్డికి నివాళులర్పించారు.



మధ్యాహ్న కార్మికుల తొలగింపుపై నిరసన



ప్రజాశక్తి-నందిగామ: 'ఇది మంచి ప్రభుత్వం' అని గొప్పగా చెప్పుకుంటూ 23 సంవత్సరాల నుండి పని చేస్తున్న మధ్యాహ్నం భోజనం కార్మికులను తొలగించడం సబబు కాదని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ అన్నారు. నందిగామ మండలంలో మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించడాన్ని నిరసిస్తూ లింగాలపాడు గ్రామంలో జిల్లా పరిషత్, ఎంపీపీ స్కూళ్ల వద్ద బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ లింగాలపాడు గ్రామంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల అక్రమ తొలగింపులను ఆపాలని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఈఓ, హెచ్‌ఎంలు రాజకీయ వేధింపులకు లొంగద్దన్నారు. లింగాలపాడులో మొత్తం తొమ్మిది మందిని తొలగించారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే జిల్లావ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్, వెంకకటేష్, ఖాజు, వేల్పుల ఏసోబు, కళావతి, సత్యవతి పాల్గొన్నారు.



సూర్యదేవరకు నివాళి

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ కమ్యునిస్టు నాయకులు సూర్యదేవర నాగేశ్వరరావు తొమ్మిదవ వర్ధంతి సభ రైతుపేటలోనీ చండ్ర రాజేశ్వరరావు భవన్‌లో బుధవారం జరిగింది. పాత బస్టాండ్ సెంటర్ చౌదరి హోటల్ నుంచి మెయిన్ బజార్, గాంధీ సెంటర్, విజయ టాకీస్, సీఎం రోడ్డు మీదుగా రైతుపేట సూర్యదేవర నాగేశ్వరరావు విగ్రహం వరకు కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు వల్లంకొండ బ్రహ్మం అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, కౌన్సిలర్ శాఖమూరి స్వర్ణలత పాల్గొన్నారు.

ఫన్ టైమ్ క్లబ్‌లో క్రీడా సదుపాయాలకు కృషి : ఎంపి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: బిజీ లైఫ్‌లో సంప్రదాయాలతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ నిర్వహిస్తున్న ఫన్ టైమ్ రిక్రియేషన్ సెంటర్‌లో అన్ని క్రీడా సదుపాయాలు వుండే విధంగా మరింతగా అభివృద్ధి చేస్తానని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. ఫన్ టైమ్ క్లబ్ లో క్లబ్ సభ్యులు బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి పాల్గొన్నారు. పన్ టైమ్ క్లబ్ లోని జిమ్, ఇండోర్ స్టేడియంను సందర్శించారు. అనంతరం క్లబ్ సభ్యులు ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిమాట్లాడుతూ గత నలభై సంవత్సరాలుగా క్రమశిక్షణతో ఈ క్లబ్ ను నిర్వహించటం సామాన్యమైన విషయం కాదని క్లబ్ సభ్యులను అభినందించారు. క్లబ్ సభ్యులు కోరిన విధంగా షటిల్ కోర్ట్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫన్ టైమ్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), వైస్ ప్రెసిడెంట్ అట్లూరి సుమ బిందు, సెక్రటరీ కిలారు వెంకట శివాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొసరాజు విజయబాబు, ట్రెజరర్ ముప్పవరపు సతీష్ బాబు, టిడిపి రాష్ట్ర నాయకులు బొప్పన భవ కుమార్, కార్పొరేటర్ దేవినేని అపర్ణ, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



పొలంబడి

ప్రజాశక్త-జగ్గయ్యపేట: మండలంలోని గౌరవరం బండిపాలెం గ్రామాల్లో బుధవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ రైతులు సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యవసాయం లాభసాటిగా చేసేందుక ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సి భవాని, ఏవో వరలక్ష్మి పాల్గొన్నారు.

ఉధృతంగా పెద్దవాగు

ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం



విజయవాడ రూరల్ : తరచూ భారీ వర్షాల సమయంలో విజయవాడ రూరల్ మండలం నున్నలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న పెద్ద వాగుపై బ్రిడ్జి నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. నున్న కోర్సు కొండ ప్రాంతం నుంచి ప్రవహించే ఈ పెద్దవాగు ఉధతంగా ప్రవహిస్తే నున్న - వికాస్ కాలేజీ రోడ్డులో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతున్నాయి. నున్నకు కేవలం కిలోమీటరున్నర దూరంలో ఉన్న పెద్ద వాగు కారణంగా అవతల వైపున ఉన్న వికాస్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యాభ్యాసం చేసే వేలాది విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. అలాగే గత ప్రభుత్వం స్థానిక ఇండ్లాస్ శాంతి వనం వెనుక సుమారు పది వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించింది. ఇప్పటికే వందలాది ఇళ్ల నిర్మాణం పూర్తవ్వగా, సుమారు 500 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈ కాలనీ నున్నకు సుమారు ఆరు కిలో మీటర్ల దూరంలో ఉంది. రెండు రోజుల క్రితం అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి పెద్ద వాగు ఉధతంగా ప్రవహించింది. చిన కంచి సమీపంలో నున్న - వికాస్ కాలేజీ రోడ్డుపై నాలుగు అడుగుల మేర వరద నీరు ప్రవహించింది. ఫలితంగా ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. వాగు ఉధతి తగ్గటానికి సుమారు రెండు మూడు గంటల సమయం పట్టింది. వాగు ఉప్పొంగి ప్రవహించడం వల్ల గ్రామానికి ఎలాంటి ముప్పు లేకపోయినప్పటికీ, ఆ మార్గంలో రాకపోకలు జరిపితే మాత్రం ప్రాణాపాయం తప్పదని స్థానికులు చెబుతున్నారు. కొండ ప్రాంతం నుంచి వచ్చ పెద్ద వాగు ప్రవాహం స్థానిక చెరువులలోకి వెళ్లేది. పోలవరం కుడి ప్రధాన కాల్వ నిర్మాణం తర్వాత ఆ వాగు ప్రవాహం చిన కంచి సమీపంలోనే పోలవరం కాల్వలో కలుస్తోంది. కాగా, వాగు ఉధతి వల్ల వికాస్ కాలేజీలో చదివే వేలాది మంది విద్యార్థులతోపాటు జగనన్న కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చిన కంచి వద్ద వాగుపై చప్టా నిర్మించినా, సాధారణంగా వాగు సాయంత్రం సమయంలోనే పొంఇ ప్రవహిస్తోందని, దానికి రెండు వైపులా పెద్ద పెద్ద గోతులు ఉంటంతో ప్రమాదకరంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నున్న - వికాస్ కాలేజీ రోడ్డుపై పెద్ద వాగుపై తక్షణమే బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ముగిసిన ఆటల పోటీలు

ప్రజాశక్తి-గంపలగూడెం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 23, 24 తేదీల్లో ఎస్‌జిఎఫ్‌ఐ పాటలు పోటీలు విజయవంతంగా జరిగాయని క్రీడల కోఆర్డినేటర్ హెచ్.అంజయ్య తెలిపారు. విజేతలైన జట్లు అక్టోబర్ 9వ తేదీ నుండి 28 వరకు తిరువూరు గర్ల్స్ హైస్కూల్ నందు జరుగునున్న క్రీడల్లో పాల్గొంటారని చెప్పారు. ఈ క్రీడల్లో సహకరించిన ప్రతి ఒక్కరికి అంజయ్య కృతజ్ఞతలు తెలిపారు.



సమస్యల పరిష్కారానికి మత్స్యకారులు వినతి



ప్రజాశక్తి-బంటుమిల్లి : ఆక్వా రైతులు సొసైటీలుగా ఏర్పడి ప్రభుత్వ పరమైన అన్ని ప్రయోజనాలు పొందాలని జిల్లా కలెక్టర్ డికే బాలాజీ ఆక్వా రైతులకు సూచించారు. జిల్లా కలెక్టర్ బుధవారం కత్తివెన్ను మండలం చినగొల్లపాలెం గ్రామంలో సాయి హర్షిత్ ఆక్వా టెక్ కంపెనీ సందర్శించి రొయ్య, పండుచేప విత్తనం తయారీ పరిశీలించారు. లార్వా దశ నుంచి పోస్ట్ లార్వా తదితర దశల్లో సీడ్ పెరుగుదల, తయారీకి వినియోగించే ఫీడ్, మందులు తదితర వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చినగొల్లపాలెం సర్పంచ్ గ్రామస్తులు మత్స్యకారులు కలెక్టర్ ను కలిసి తమ సమస్యలు వివరించారు. సముద్ర మొగ పూడిక వల్ల మత్స్యకారుల జీవన ఆదాయం తగ్గిపోయిందని, మొగ పూడిక తీయించాలని, ఉప్పుటేరు కొత్త కాలువ స్ట్రైట్ కట్ డ్రెడ్జింగ్ చేసి పూడిక తీయించాలని, చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు జీవనభృతి మంజూరు చేయాలని, మత్స్యకారులకు వలలు ఐస్ బాక్సులు, ఏరియేటర్లు మంజూరు చేయాలని, లక్ష్మీపురం పిహెచ్‌సి దూరంగా ఉందని, దీవులలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయించాలని కలెక్టర్‌ను కోరారు. మత్స్య కారులకు ప్రభుత్వ పథకాలు ద్వారా వలలు, ఐస్ బాక్సులు, ఏరియేటర్స్ అందించుటకు చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ గరిసపూడి వద్ద వెనామి రొయ్యల చెరువు సాగు పరిశీలించారు. అనంతరం గరిసపూడి అండర్ టన్నెల్ వద్ద పండుగప్ప చేప కేజ్ కల్చర్ పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా మత్స్యశాఖ జేడి ఏ చంద్రశేఖర్, ఏడి నాగబాబు తాసిల్దారు కే జి ఎస్ సోమేశ్వరరావు ఎంపీడీవో మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు



పమిడిముక్కల మండలంలో పొలంబడిలో పాల్గొన్న అధికారులు, రైతులు

సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-పమిడిముక్కల : వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు పొందాలని గన్నవరం వ్యవ సాయ సంచాలకులు టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలంలోని గోపువానిపాలెంలో 'పొలంబడి' జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతులు వరి పంటకు నీటిని ఎల్లప్పుడూ నిల్వ ఉంచాలని అన్నారు. రసాయన ఎరువులు కాకుండా సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు సాధించొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యార్లగడ్డ భూషయ్య, యార్లగడ్డ రాజేంద్రప్రసాద్, మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తీర్ణ కార్యక్రమం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని మచిలీపట్నం మండల వ్యవసాయా ధికారి డి. హరిక తెలిపారు. బుధవారం మచిలీపట్నం మండలం లోని పెదపట్నం గ్రామంలో 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. ఈ సందర్భంగా పంటల సాగుపై చర్చలు, రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని చేరువ చేయడం, వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించారు. కష్ణా జిల్లా రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, తలారి సోమశేఖర్, మీనవల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా ఫార్మసిస్ట్ వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్ సైన్స్ కళాశాలలో ఇండియన్ ఫార్మాసిటికల్ అసోసియేషన్ గుడ్లవల్లేరు శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి శ్రీరామమూర్తి, డ్రగ్ ఇన్స్పెక్టర్, గుడివాడ నుండి విచ్చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు మాట్లాడారు. ఈ వేడుకలలో భాగంగా వ్యాసరచన వక్తృత్వ స్లోగన్ పోటీలను నిర్వహించగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రం, బహుమతులను అందించారు. కళాశాల ప్రిన్సిపల్ తో పాటు ఐపిఏ గుడ్లవల్లేరు శాఖ ప్రెసిడెంట్ డాక్టర్ పి రవిష, సెక్రెటరీ డాక్టర్ ఏ సాయి దాత్రి, సభ్యులు ఎస్కే నాగూర్ మీరావలి పాల్గొన్నారు. ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం ఉప్పులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్ట్ మాలతిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.సాయినిఖిత ఎంపిహె చ్ఇఒ శ్రీనివాస రావు, హెల్త్ సూపర్ వైజర్ శారమ్మ, గ్లోరీ పాల్గొన్నారు.

ఘర్షణలపై శాంతి కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి పెడన : వివిధ వర్గాల మధ్య ఘటన జరిగి పది రోజులు దాటినా నేటికీ పెడనలో ఉద్రిక్తత తగ్గలేదు. జిల్లా కలెక్టర్ డికే బాలాజీ, ఎస్పీ ఆర్ గంగాధర్ ల ఆదేశాల మేరకు సిసిఎస్ డిఎస్పి సుభాష్, బందర్ డి.ఎస్.పి సుభానులతోపాటు ఆర్డీవో వాణీలను శాంతి కమిటీగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో గత రెండు రోజులుగా శాంతియుతంగా ఆయా వర్గాల వారిని పిలిపించి విచారించారు. బుధవారం మరోసారి మున్సిపల్ కార్యాలయంలోని చాంబర్లో సంబంధిత నాయకులతో అలాగే ఓ వర్గానికి చెందిన బంధు ఐక్య వేదిక నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. అయితే గత పది రోజులుగా ఇది వర్గాల మధ్య ఘర్షణలు చెల్లరేగు తున్న పట్టణ ప్రధాన పౌరుడు స్పందించకపోవడంపై బంధు ఐక్యవేదిక ఆగ్రహం వ్యక్తం చేసింది. కేవలం ప్రధాన పౌరుడు ప్రాంతంలో మరో వర్గం ఉండడమే ఇందుకు కారణం అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాకుండా ఈ రాళ్ల దాడిలో తమ వర్గానికి చెందిన 15 మందికి పైగా గాయాలు అయ్యాయని అందువలన తాము తెలిపిన విధంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుకు సహకరించి కేసు నమోదు చేయాలని చెప్పారు.



ఇరు వర్గాలతో చర్చ జరుగుతున్న శాంతి కమిటీ సభ్యులు

సామాజిక మధ్యమాలపై మూడో కన్ను

ఘటన జరిగి 10 రోజులు గడిచిన ఇరు వర్గాలు సామాజిక మాధ్యమాలు, ఆయా గ్రూపుల్లో కొన్ని అసాంఘిక మాధ్యమాలను విడుదల చేస్తున్నారు. వీటిపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని శాంతి కమిటీ తెలుసుకుం టుందన్నారు. అంతేకాకుండా విద్వేషాలను, మతాలను రెచ్చగొట్టే విధంగా ఉన్న పోస్టులు పెట్టిన సంబంధిత వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని శాంతి కమిటీ సభ్యులు పేర్కొంటున్నారు. ఈ మేరకు సంబంధిత పోస్టు పెట్టిన వారిని పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు.




వరద బాధితులకు విరాళాలు

ప్రజాశక్తి-గుడివాడ : ఇటీవల సంభవించిన విపత్తు వల్ల నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి విద్యావికాస్ ఇంగ్లీషు మీడియం చిన్నా రులు, సిబ్బంది రూ.52,300, విద్యావికాస్ యాజ మాన్యం తరుపున మరో రూ.52,300 కలిపి మొత్తం 1,06,400 రూపాయలను బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి విద్యావికాస్ డైరెక్టర్ సాంబశివరావు చెక్కును అందచేశారు.

వికాస్ రెయిన్‌బో...

వికాస్ రెయిన్‌బో ఇంగ్లీషు మీడియం వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి రూ.50వేలు చెక్కును రెయిన్‌బో సెక్రటరీ పుట్టి రామచంద్రశేఖర్ ప్రత్యక్షంగా అందజేశారు.

అలాగే సిపిఎం సహాయ నిధికి రూ.15 లక్షల చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబుకు బుధవారం సిటీ సిరి మీడియా ఎండి దండమూడి కష్టమోహన్, గుడివాడ సిటీ కేబుల్ ఎండి కొల్లి నారాయణప్రసాద్‌లు అందజేశారు.



కొనకళ్ల నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్‌గా బీసీ నాయకులు, మాజీ లోక్‌సభ సభ్యులు కొనకళ్ళ నారాయణరావుని నియమించడం అభినందనీ యమని ఏపీ పిటిడి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్పి శేషగిరిరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే ఏపీఎస్ఆర్టీసీలో 46 శాతంకు పైగా బీసీ ఉద్యోగులు పనిచేస్తున్నారని, ఒక బీసీ నేతను చైర్మన్‌గా చేయడం సంస్థ అభివృద్ధికే కాకుండా, బీసీ సమస్యల పట్ల అవగాహన ఉన్న కొణకళ్ళ నారాయణ రావు వల్ల బీసీ ఉద్యోగులకు మేలు చేకూరుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఒక బిసి నాయకున్ని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్‌గా నియమించి మరొక్కసారి బీసీల పట్ల వారికి ఉన్న ప్రేమాభిమానాలను చూపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడుకి ఏపీ పిటిడి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నట్లు తెలిపారు.

కొడాలి నాని అవివేకంగా మాట్లాడుతున్నారు : వెనిగండ్ల

ప్రజాశక్తి - గుడివాడ : మూడు నెలల నుంచి ఎక్కడికి వెళ్లాడో తెలియని కొడాలి నాని బుధవారం తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రత్యక్షమై అవివేకంగా మాట్లాడడం తగదని ఎంఎల్ఏ వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాల యంలోని ప్రజావేదికలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌మోహనరెడ్డి దగ్గర ఎంత ప్యాకేజీ తీసుకుని మాట్లాడుతున్నావో ముందుగా తెలిపి అప్పుడు కొడాలి నాని తిరపతి లడ్డు విషయంలో మాట్లాడితే బాగుంటుందన్నారు. ఇప్పటికైన బుద్ధి మార్చుకుని ఇంట్లో కుర్చుంటే మంచిదన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, అర్యవైశ్యసంఘం నాయకులు గోకవరపు సునీల్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత భారత్ విజన్ 2047 కార్యక్రమంలో ప్రస్తుత ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలు పరిష్కారం చేయడం ఉత్తమమని సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత భారత్ విజన్ కార్యక్రమం- 2047 కార్యక్రమం బుధవారం 50వ డివిజన్ 175 సచివాలయం నందు జరిగింది. 50, 53 డివిజన్‌లకు చెందిన వికసిత్ భారతం విజన్ ప్రోగ్రాంలో సత్యబాబు పాల్గొని మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేసి విద్య ప్రోత్సహించాలని, షేక్ రాజా హాస్పిటల్‌ను 100 పడకలగా అభివృద్ధి చేయడం ద్వారా వైద్య సదుపాయాలు ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కోరారు. భూగర్భ డ్రైనేజీ పథకం ప్రజ వినియోగంలోకి వచ్చే విధంగా కొసిచేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని, పేద ప్రజలకు అవసరమైన ప్రజా సంక్షేమ పథకాలను ప్రతినెల అర్హులకు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ సురేష్ , పట్టణ ప్రణాళిక అధికారి బోను స్థానిక టిడిపి నాయకులు పేటేటి రాజామోహన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు

పౌష్టికాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని లక్ష్మీపురం సచివాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్ వైజర్ జె.విశ్రాంతమ్మ, సిహెచ్ ఆదిలక్ష్మి పాల్గొని పౌష్టిక ఆహారంపై గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు కిషోర్ బాలికలు అంగన్వాడీ కేంద్రాలు అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు ఐసిడిఎస్ అధికారులు కిషోర్, శిరీష, ఆదిశేషమ్మ, సునీత, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక కైకాల కళామందిరంలో మెప్మా, ఐసిడిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుబ్రహ్మణ్యం పాల్గొని గర్భిణీలు, బాలింతలకు అందించవలసిన పౌష్టికాహార విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిఎంఎం సుజాత, మెప్మా, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఉంగుటూరు : పౌష్టికాహారం తీసుకోవడం వల్ల గర్భవతులు ఆరోగ్యంగా ఉంటారని, బాలింతలు బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం ద్వారా బిడ్డకు ఎ విధమైన అనారోగ్యాలు దరిచేరవు అని గన్నవరం ప్రాజెక్టు మానికొండ సూపర్వైజర్ ఎల్ దుర్గాదేవి అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో బాగంగా బుధవారం ఇందుపల్లి లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భవతులకు శ్రీ మంతాలు, పసిపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ దుర్గాదేవి మాట్లాడుతూ ఐసిడిఎస్ ద్వారా అందిస్తున్న ఆహారం తో పాటు నిరంతరం అత్యధిక పోషక విలువలు కలిగిన ఆకు కూరలు,పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల రక్తహీనత తగ్గుతుంది అని మంచి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణమ్మకు నవహారతులుపై ట్రయల్ రన్



ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గా ఘాట్‌లోకృష్ణమ్మ నవహారతులు సమర్పించే కార్యక్రమం ట్రయల్ రన్‌ను ఆలయ అధికారులతో కలిసి హాజరై ఆలయ ఈవో కెఎస్ రామారావు బుధవారం వీక్షించారు. నవహారతుల కార్యక్రమం అత్యంత వైభవంగా, కన్నుపండుగగా నిర్వహించడం జరిగిందని ఇఓ రామారావు తెలిపారు.

స్మార్ట్‌ఫోన్లపై రాయితీ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అత్యంత వేగంగా పెరుగుతున్న స్మార్ట్ ఫోన్ బ్రాండ్ టెక్ బ్రాండ్, నథింగ్. రాబోయే ఫ్లిప్ కార్ట్ బిగ్ బిలియన్ డేస్ కోసం నథింగ్, సిఎంఎఫ్ ఉత్పత్తులపై గొప్ప డిస్కౌంట్లను ప్రకటించినట్లు బ్రాండ్ వ్యూ సంస్థ ప్రతినిధి ఎస్.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. టెక్ బ్రాండ్(2ఎ), నథింగ్ ఫోన్ (2ఎ) ప్లస్ వరుసగా అతి తక్కువ ధరలు రూ. 8,999, రూ.23,999లకు అందుబాటులో ఉందని అన్నారు., సిఎంఎఫ్ ఫోన్ 1 అతి తక్కువ ధర రూ.12,999, సిఎంఎఫ్ వాచ్ ప్రో అతి తక్కువ ధర రూ.2,499 కాగా, సిఎంఎఫ్ బడ్స్ ప్రో రూ.2,499, సిఎంఎఫ్ బడ్స్ ప్రో 2 రూ.3,299, సిఎంఎఫ్ నెక్ బ్యాండ్ ప్రో అతి తక్కవ ధర రూ.1,699కు కొనుగోలు చేయవచ్చు నని తెలిపారు. పవర్ 100 డబ్ల్యూ ఛార్జర్ రూ.3,499లకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

మార్కెట్లోకి ఎమ్‌జి విండర్స్ కారు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: జెఎస్‌డబ్ల్యు ఎం.జి.మోటార్ ఇండియా ఆధ్వర్యంలో సరికొత్తగా సియువి ఎమ్‌జి విండర్స్ కారు మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సతీందర్ సింగ్ బజ్వా ఒక ప్రకటనలో తెలిపారు. సియువి అత్యాధునిక ఏరోడైనమిక్ డిజైన్, విశాలమైన, విలాసవంతమైన ఇంటీరియర్స్, భరోసాతో కూడిన భద్రత, స్మార్ట్ కనెక్టివిటీ, డ్రైవింగ్ సౌకర్యం, అనేక ఫీచర్లను కలిగి ఉందని తెలిపారు. బ్యాటరీ జీవితకాల వారంటీ, మూడు సంవత్సరాల తరువాత 60 బై బ్యాక్ హామీ, ఎం.జి. యాప్ ద్వారా ఉచిత ఛార్జింగ్ వంటి ఆఫర్లు ఉంటాయని తెలిపారు. విండర్స్ ఒక అత్యుత్తమమైన ఏరోగ్లైడ్ డిజైన్ లాంగ్వేజ్‌నుకలిగిఉందన్నారు. ఎం.జి. విండర్స్‌కారుధర రూ.13.49 లక్షలు ఎక్స్ షోరూమ్‌గా నిర్ణయించినట్లు తెలిపారు. అక్టోబరు 3వ తేదీ నుండి అన్ని షోరూమ్‌లలోనూ బుకింగ్స్ ప్రారంభించినట్లు తెలిపారు.

డైసన్ అన్‌ట్రాక్ హెడ్‌ఫోన్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: డైసన్ సంస్థ ఆధ్వర్యంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన అన్‌ట్రాక్ హెడ్‌ఫోన్‌లను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు మార్కెటింగ్ ప్రతినిధి ఎం.ఈశ్వర్ కుమార్ తెలిపారు. బుధవారం నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో హెడ్‌ఫోన్లను ఆవిష్కరించారు. సంగీతాన్ని ఆస్వాదించాలనుకునే వారికి ఈహెడ్‌ఫోన్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. డైసన్ సంస్థ ఎలక్ట్రానిక్స్ యూత్‌కు అందించడంలో అగ్రస్థానంలో ఉందని ఎప్పటికపుడు మార్పులు చేస్తూ నూతన ఉత్పత్తులను తీసుకువస్తున్నట్లు తెలిపారు. వీటి ధర రూ.44,900గా నిర్ణయించారని, అన్ని డైసన్ డెమో స్టోర్‌లలో అందుబాటులో ఉంటాయని అలాగే ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌లలో కూడా లభ్యమవుతాయని తెలిపారు.

బాదంతో చక్కటి ఆరోగ్యం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ప్రతిరోజూ ఆహారంలో బాదం పప్పులను తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండటంతో పాటు హృదయ సమస్యలు రావని ప్రముఖ పోషకాహార నిపుణులు కె.ఎస్.ఆర్.ప్రసాద్ తెలిపారు. ఈ నెల 29వ తేదీన ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆరోగ్యంపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని బుధవారం నగరంలోని పాఠశాల, కలాశాలల్లో సదస్సులను నిర్వహించినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన అధ్యయనంలో 29.4 శాతం మంది హృదయ సంబంధ సమస్యలు ఉన్నవారు బాదం తీసుకోవడం వలన ఎటువంటి సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. బాదంలో ప్రోటీన్, కొవ్వులు, జింక్, డైటరీ ఫైబర్, మెగ్నీషియం, పొటాషియంతో పాటు 15 ముఖ్యమైన పోషకాలు లభిస్తాయన్నారు.

స్వచ్ఛ బెజవాడ అందరి లక్ష్యం కావాలి

డాక్టర్ జి.సమరం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచితేనే మనిషి జీవన ప్రమాణాలు పెరుగుతాయని స్వచ్ఛభారత్ విజయవాడ నగరపాలక సంస్థ బ్రాండ్ అంబాసిడర్,రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి. సమరం అభిప్రాయపడ్డారు. ప్రతి మనిషి తాను పరిశుభ్రంగా ఉండటంతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రతగా ఉంచడానికి కొంత సమయాన్ని కేటాయించాలని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడలోని నాస్తిక కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా,విజయవాడ నగరపాలక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 'స్వచ్ఛభారత్ వైపు స్వచ్ఛమైన అడుగు' అనే అంశం పైన వ్యాసరచన పోటీలు జరిగాయి. ఈ పోటీలను ప్రారంభిస్తూ డాక్టర్ జి. సమరం మాట్లాడారు. మహాత్మా గాంధీ కేవలం రాజకీయ స్వతంత్రాన్ని కాకుండా స్వచ్ఛమైన భారతదేశం, దాని అభివద్ధిని కూడా కాంక్షించారని డాక్టర్ సమరం పేర్కొన్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ దానిద్వారా స్వచ్ఛభారత్ ను సాధించే లక్ష్యంతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యాసరచన పోటీల్లో నగరంలోని వివిధ కాలేజీలు, హైస్కూల్ లకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ,



తతీయ బహుమతులు సాధించిన వారితో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా సర్టిఫికెట్లు ఇస్తామని డాక్టర్ సమరం పేర్కొన్నారు. అక్టోబర్ ఒకటో తేదీన నిర్వహించే కార్యక్రమంలో విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర చేతుల మీదుగా సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు..ఈ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియంత, జి.రష్మీ, రెడ్ క్రాస్ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

అభ్యుదయ మహిళా మండలి సాయం



సాయం అందజేస్తున్న అభ్యుదయ మహిళా మండలి సభ్యులు

ప్రజాశక్తి-భవానీపురం: వరద బాధితులకు అభ్యుదయ మహిళా మండలి ఆధ్వర్యంలో తమవంతు సహాయ సహకారాలను అందజేస్తున్నట్లు అభ్యుదయ మహిళా మండలి అధ్యక్షురాలు వర్రె సుశీల చెప్పారు. బుధవారం భవానీపురం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని సంస్థ కార్యాలయంలో వరద బాధితులకు దుప్పట్లు, నిత్యావసరాలు, తదితర వస్తు సామాగ్రిని ఆమె అందజేశారు. ఈ సందర్భంగా సుశీల మాట్లాడుతూ వరదల సమయంలో ఇప్పటి వరకు రెండు వేల మందికి భోజనాలు స్వయంగా వండి పంపిణీ చేశామని చెప్పారు. అలాగే 200 మందికి వంట పాత్రలు, 350 మందికి దుప్పట్లు, నిత్యావసర సరుకులు అందజేశామని వివరించారు. సింగ్‌నగర్ వాంబే కాలనీకి చెందిన ఒక పేద ముస్లిం మహిళ వరదల్లో తన కుట్టు మిషన్లతో పాటు ఇంట్లోని సామాగ్రి మొత్తం కోల్పోయి తమ సంస్థ సాయం కోరగా, ఆమెకు కొత్త గ్యాస్ స్టవ్, ఫ్యాను, బట్టలు దుప్పట్లు, వంట పాత్రలు, కుట్టు దారాలు ఇతర సామాగ్రిని అందించామని చెప్పారు. తమ సేవ కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలు విజయవాడ చిన్మయి మిషన్ వారికి, హైదరాబాద్‌కు చెందిన జంపాల, విజయవాడకు చెందిన జీవిత చౌదరి, అలాగే కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ వినాయక రెసిడెన్సికి చెందిన మహిళలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

చిన్న షాపుల యజమానుల్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్యుమరేషన్‌లో ట్రేడ్ లైసెన్స్, లేబర్ లైసెన్స్, కమర్షియరల్ లైసెన్స్ లేని కారణంగా గ్రౌండ్ ఫ్లోర్ లోని చిన్న చిన్న కిరాణా షాపులు, బడ్డీ కొట్టులు నమోదు కాలేదని వారికి కూడా నష్టపరిహారం అందే విధంగా చూడాలని ఎంపి కేశినేని శివనాథ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సిఎం చంద్రబాబు వరద బాధితులకు నష్టపరిహారంగా అందించే ఆర్థిక సాయం విడుదల కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో వరద ముంపు ప్రాంతం లో ఎన్యూమరేషన్ సందర్భంగా నెలకొన్న సమస్యలు వుంటే చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపిలు, ఎమ్మెల్యేలను కోరారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ లైసెన్స్ లేని కారణంగా ఎన్యూమరేషన్‌లో నమోదు కాక ఇబ్బంది పడుతున్న బాధితుల ఇబ్బందులను తెలియజేశారు.

దుర్గమ్మను దర్శించుకున్న కలెక్టర్

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. అనంతరం కలెక్టర్ ధర్మపదం వేదికపై జరుగుచున్న కూచిపూడి నృత్య ప్రదర్శనను ఆసక్తిగా తిలకించి, కళాకారులను ప్రోత్సహించారు.



ఇన్ఫోసిస్, శ్రీరామకృష్ణ సేవాశ్రమ సేవలు అభినందనీయం



ప్రజాశక్తి-భవానీపురం: తోటి వారికి సాయపడాలనే మంచి మనసుతో వరద బాధితుల సహాయార్థం నిత్యావసర సరుకులను అందిస్తున్న ఇన్ఫోసిస్ ఫౌండేషన్, శ్రీ రామకష్ణ సేవాశ్రమ సేవలు అభినందనీయమని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) అన్నారు. బుధవారం ఇన్ఫోసిస్ ఫౌండేషన్, శ్రీరామకష్ణ సేవాశ్రమ సంయుక్త ఆధ్వర్యంలో ఊర్మిళానగర్‌లోని హెచ్2ఓ ఫంక్షన్‌హాల్‌లో వరద బాధితులకు నిత్యావసరాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుజనా హాజరై బాధితులకు నిత్యావసరాలను తమ చేతుల మీదుగా పంపిణీ చేశారు. శ్రీరామకష్ణ సేవాశ్రమ స్వామి జపానంద మహారాజ్ మాట్లాడుతూ ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ద్వారా శ్రీరామకష్ణ సేవాశ్రమం నేతత్వంలో పశ్చిమంలోని రెండువేల మంది వరద బాధితులకు నిత్యావసర కిట్లను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు చంద్రమౌళి, సతీష్, అడ్డూరి శ్రీరామ్, పైలా సోమినాయుడు, బొమ్మసాని సుబ్బారావు, దుర్వేసుల హుస్సేన్, తిరుపతి అనూష, ఇన్ఫోసిస్ మమత ఫౌండేషన్ సీనియర్ డెలివరీ ఇంచార్జ్ వంశీ పరంజ్యోతి, దేవన బోయిన వెంకట్ పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, కామినేని శ్రీనివాస్

దసరా ఉత్సవాల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 3 నుంచి 12వ తేదీ వరకు జరిగే అమ్మవారి దసరా ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ ఈఓ కె.ఎస్.రామారావు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, గద్దె రామ్మోహన్‌రావు, పోలీసు ఉన్నతాధికారులు, అగ్నిమాపక సిబ్బంది సంబంధిత అధికారులతో బుధవారం తాడిగడపలోని సుజనా చౌదరి కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సుజనా మాట్లాడుతూ సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇస్తూ వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అమ్మవారి దర్శనం చేసుకొనేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలీస్ బందోబస్తు తగినంత ఏర్పాటు చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చే యాత్రికులు అమ్మవారి దర్శనం మనస్ఫూర్తిగా చేసుకునేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. అలాగే క్యూలైనులో వచ్చేవారికి మంచినీరు సరఫరా చేయాలని, పారిశుధ్యం నిర్వహణ పక్కాగా ఉండాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన అన్ని మందులు అందుబాటులో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రసాదం తయారీలో పరిశుభ్రత విధిగా పాటించాలన్నారు.